నవతెలంగాణ



వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శుక్రవారం 25 ఆగస్టు 2023

రూ.900లో రూ.300 కట్

చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు కూలీల వినతి



నవతెలంగాణ-వెంకటాపురం

ఇసుక ర్యాంపులో రోజువారీ కూలీ పనులు చేస్తే వచ్చే కూలీ సొమ్ములు రూ.900. ఇందులో వివిధ అభివృద్ధి పనులకు అంటూ ఇసుక సొసైటీ సభ్యులు రూ.300 వసూలు చేస్తున్నారు. కూలీల శ్రమను దోచుకుంటున్న మరికాల ఇసుక సొసైటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు గురువారం లక్ష్మీనగరం కూలీలు వినతిపత్రం అందజేశారు.లక్ష్మీనగరం గ్రామానికి చెందిన 98 కుంటుంబాల వారు మరికాల ఇసుక రీచ్‌లో ఇసుక లోడ్ చేసిన లారీల్లో వివిధ రకాల కూలీ పనులు చేస్తున్నారు. ఇందుకు గాను రూ.900 కూలీ చెల్లిస్తారు. కానీ మరికాల పంచాయతీ అభివృద్ధి పేరుతో రూ.100,దేవుడి గుడి నిర్మాణం పేరుతో మరో రూ.100, అదనపు ఖర్చుల పేరుతో రూ.100 కోతలు పెడుతూ రూ.600 చెల్లిస్తున్నారు. దీంతో తమకు న్యాయం చేసి కూలి సొమ్ములు మొత్తం చెల్లిచేలా చర్యలు టెడుకోవాలని కూలీలు తహసీల్దార్‌ను కోరారు.

కిరాణంలో చోరీ... నగదు, వస్తువులు అపహరణ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని బసవరాజుపల్లి శివారు సింగరేణి 8 ఇంక్లైన్ సమీపంలో ఉన్న ప్రశాంత్ కిరాణం షాపులో గురువారం ఉదయం చోరీ జరిగింది. రూ.15 వేల నగదు, రూ.10వేల విలువ చేసే సామాగ్రి దొంగలించకపోయినట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు ప్రశాంత కథనం ప్రకారం... ప్రశాంత్ కిరణం షాపుతో పాటు మినీ ఏటీఎం సెంటర్‌ను నడుపుతుంటాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి షాపు మూసుకొని ఇంటికి వెళ్ళాడు. తెల్లవారి షాపుకు వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉండడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు దీంతో క్లూస్ టీం సీఐ రాజ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'స్టేషన్' బీఆర్ఎస్‌లో రచ్చ

రచ్చబండ దగ్గరకు రా.. చూసుకుందాం...

'కడియం'కు 'తాటికొండ' సవాల్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇద్దరు ఇక్కడి నుండే డిప్యూటీ సీఎంల య్యారు. తొలిదశలో ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య డిప్యూటీ సీఎం కాగా, అనంతరం ఆయన్ను బర్తరఫ్ చేశాక అదే స్థానంలో వరంగల్ ఎంపీగా ఉన్న కడియం శ్రీహరి డిప్యూటీ సీఎం అయ్యారు. వీరిద్దరి మధ్య తీవ్ర విభేధాలున్నాయి. గత ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి 'కడియం' భంగపడ్డారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో 'కడియం', 'తాటికొండ'కు సంపూర్ణంగా సహకరించారు. తొలుత గొడవలు జరిగినా, అనంతరం గొడవలు సద్దుమణిగాయి. ఈసారి బీఆర్ఎస్ టికెట్ 'కడియం'కు దక్కింది. దీంతో 'తాటికొండ'కు మింగుడు పడని పరిస్థితి ఉంది. పలు సందర్భాల్లో ఇద్దరు నేతలు వ్యక్తిగత విమర్శలు చేసుకున్నారు. పార్టీ టికెట్‌ను కేటాయించాక బుధవారం మొదటిసారి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చిన సందర్భంగా పరోక్షంగా 'తాటికొండ'పై 'కడియం' పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో గురువారం జఫర్‌గడ్ మండలం హిమ్మత్ నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సైతం 'కడియం'పై నేరుగానే విమర్శలు గుప్పించారు. 'కడియం' అవినీతి తిమింగళం.. దొంగ మీటింగ్‌లు పెట్టడం కాదు.. రచ్చబండ దగ్గర మీటింగ్ పెట్టు ..నువ్వు, నేను చూసుకుందాం' అంటూ 'కడియం'కు సవాల్ విసిరారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం తప్పేట్టు లేదని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.



సమన్వయం కుదిరేనా..?

'స్టేషన్' బీఆర్ఎస్ టికెట్ 'కడియం'కు ఖరారయ్యా ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. వీరిద్దరి మధ్య రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమన్వయం చేసి విభేదాలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. బుధవారం 'పల్లా' ఎమ్మెల్యే రాజయ్య ఇంటికి వెళ్లినా ఆయన లేకపోవడం, 'పల్లా' వచ్చినట్టు సమాచారం వచ్చినా 'తాటికొండ' కలవకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. 'పల్లా' రాజీ యత్నాలు ఫలించకపోతే హైద్రాబాద్ స్థాయిలో ఇద్దరు నేతలను పిలిచి వారి మధ్య సమన్వయం కుదిర్చి ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొనేలా మార్గదర్శకత్వం చేసి పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండ్రోజులు ఇద్దరు నేతల మాటలు గతంలో మాదిరిగానే వుండడం బీఆర్ఎస్ పార్టీలోనే కాకుండా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.

కొనసాగుతున్న మాటల యుద్ధం...

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ తొలి జాబితాలోనే 115 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించిన అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇద్దరు నేతలు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిల మధ్య యధావిధిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. పార్టీ టికెట్ దక్కాక బుధవారం హైద్రాబాద్ నుండి మొదటిసారి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చిన 'కడియం' పరోక్షంగా 'తాటికొండ' అవినీతిపై విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే పదవిని నియోజకవర్గ అభివృద్ధికే ఉపయోగించుకున్నానని, ఏనాడు స్వార్థానికి ఉపయోగించుకోలేదన్నారు. ఎవరికీ పదవులు ఇప్పిస్తానని డబ్బులు తీసుకోలేదని, అటువంటిదేమైనా వున్నా, అవినీతికి పాల్పడినట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకుంటానని పరోక్షంగా శ్రీహరి, 'తాటికొండ' పై ఆరోపణలు చేశారు.

రాజయ్య ఘాటు వ్యాఖ్యలు...

కడియం శ్రీహరి అవినీతి తిమింగళమని, నియోజకవర్గంలో ఎక్కడపడితే అక్కడ ఆరుద్ర పురుగులాగా ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే కాకముందు కడియం ఇంటి కిటికీలకు గోనె సంచులు ఉండేవని, ఇప్పుడు ఇన్ని డబ్బులు ఎక్కడి నుండి వచ్చాయంటూ విరుచుకుపడడం గమనార్హం. కడియం గురించి మొతం తెలుసని, పుస్తకం కూడా ఉందని, అవసరమొచ్చినప్పుడు కడియం ఆస్తులు ఎక్కడెక్కడ వున్నాయో బయటపెడుతానని వ్యాఖ్యానించారు. కడియం మంత్రిగా ఉన్నప్పుడు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని కుదువపెట్టి సింగపూర్, మలేసియాలో ఆస్తులు సంపాదించాడని విమర్శించడం చర్చకు దారి తీస్తోంది. 2014, 2018 ఎన్నికల కోసం ఆస్తులన్నీ అమ్ముకున్నాని, రాజకీయం కోసం ఆస్తులు అమ్ముకున్న చరిత్ర నాదని, ఆస్తులు కొనుక్కున్న చరిత్ర కడియందని వ్యాఖ్యానించడం గమనార్హం. 20 సంవత్సరాలుగా నియోజకవర్గానికి దూరమైన కడియం వ్యక్తిగత ఆస్తులను పెంచుకుంటూ రాజకీయాన్ని వ్యక్తిగతంగా వాడుకుంటున్నారని ఆరోపణలు చేయడం కొసమెరుపు.

పేదల బతుకుల మీద దాడి చేస్తున్న ప్రభుత్వం

అర్ధరాత్రి గుడిసెల తొలగింపు సరైంది కాదు

అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలి

సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి రంగయ్య

పోచమ్మ మైదాన్ లో రాస్తారోకో

నవతెలంగాణ-కాశిబుగ్గ

అర్హులైన పేదలకు పట్టాలిచ్చి, పక్క గృహాలు కట్టించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పేదల బతుకుల మీద దాడి చేస్తున్నదని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య మండిపడ్డారు. నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు ఎంహెచ్ నగర్ 2 గుడిసెలను అధికారులు అర్ధరాత్రి కూల్చడాన్ని నిరసిస్తూ గురువారం పోచమ్మ మైదాన్ సెంటర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో తమ పార్టీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల క్రితం భూ పోరాటంలో భాగంగా నిరుపేదలు దేశాయిపేట శివారు ప్రభుత్వ భూమి లో 1600 కుటుంబాలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న గుడిసెలను నిర్దాక్షిణ్యంగా పోలీసులు జేసీబీ, డోజర్లతో మొత్తం నేల మట్టం చేశారన్నారు. వందలాది మంది పోలీసులు గుడిసెవాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ మొహరించారని, తమ గుడిసెలు తమకు దక్కాలని పేదలు ఎంత వేడుకున్నా కనికరించకుండా మొత్తం గుడిసెలను పోలీసులు, ప్రభుత్వ అధికారులు తొలగించారని అన్నారు. గతంలో అనేకసార్లు ఇంటి స్థలాలు లేని పేదలు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న ఎలాంటి స్పందన లేదన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి నేడు పేదల గుడిసెలను తొలగించడం సరైంది కాదన్నారు. పేదల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పేదలు వేసుకున్న గుడిసెలను సర్వే చేసి అర్హులైన పేదలకు పట్టాలి ఇచ్చి పక్కా గృహాలు కట్టించి, గుడిసెలు వేసుకున్న పేదవాళ్లకు తిరిగి ఆ స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మొన్న బొంది వాగులో నేడు ఎమ్‌హెచ్‌నగర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్మికులు పేదలకు ఇండ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) నాయకులు ఎండి బషీర్, జన్ను సురేష్, కల్పన, సుమన్, ఇతర నాయకులను విడుదల చేయాలని కోరారు. పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. చాలామంది పెద్దలు ప్రభుత్వ భూములను, చెరువు శిఖరం భూములను ఆక్రమిస్తున్నా స్పందించని అధికారులు ఏ దిక్కు లేని పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పేదల బతుకుల మీద దాడి చేయవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నళిగంటి రత్నమాల, సింగారపు బాబు, ముక్కెర రామస్వామి జిల్లా కమిటీ సభ్యులు మాలోతు సాగర్, ఆరూరి కుమార్, అక్కెనపల్లి యాదగిరి, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





గణపురంలో డెంగ్యూ విజృంభన అవాస్తవం

పరీక్షలు నిర్వహించి నిర్ధారించిన వైద్యాధికారులు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలో విజంభిస్తున్న డెంగ్యూ, 16 కేసులు నమోదు అనే వార్త అవాస్తవమని జిల్లా వైద్య అధికారులు తెలిపారు. ఈనెల 16న నవతెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన.. 'గణపురంలో డెంగ్యూ విజృంభన, 16 కేసులు నమోదు' అనే వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి నమూనాలు సేకరించామని తెలిపారు. ప్రతి నమూనా నెగెటివ్ వచ్చిందని, జ్వరం ఉన్న 13 మంది నుంచి రక్తం నమూనాల సేకరించి పరీక్ష కోసం ములుగు డయాగ్నస్టిక్ హబ్‌కు పంపామని తెలిపారు. గణపురం గ్రామంలో నాలుగు రోజులపాటు ఇంటింటికి ఫీవర్ సర్వే మెడికల్ క్యాంపు కొనసాగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించామని, ప్రతిరోజు పరిస్థితిని సమీక్షించడం జరిగిందన్నారు. గణపురం మండల కేంద్రంలోని స్వాతి డయాగ్నస్టిక్ కేంద్రంలో అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్ అందించిన తప్పుడు సమాచారం ప్రకారం తప్పుడు వార్త ప్రచురించినట్లు తేలిందని తెలిపారు. నిర్ధారణ పరీక్షలు లేకుండా డెంగ్యూ నిర్ధారించినందున స్వాతి డయగ్నిస్టిక్ సెంటర్ ను సీజ్ చేసి తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.



విద్యార్థుల మానసికోల్లాసానికి క్రీడలు

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల సన్నాహక సమావేశంలో భాగంగా ములుగు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. కరోనా నేపథ్యంలో రెండు విద్యాసంవత్సరాలు విద్యార్థులు క్రీడలకు దూరమయ్యారని, అనంతరం ఈ విద్యా సంవత్సరం నిర్వహిస్తున్న క్రీడల్లో అన్ని స్థాయిలలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటి రాష్ట్ర, జాతీయ స్థాయికి పంపించేలా సన్నద్ధం చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులను కోరారు. వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో ముందస్తు ప్రణాళిక, ఏర్పాట్లతో క్రీడలను పాఠశాల మండల స్థాయి, జిల్లాస్థాయిలో విజయవంతం చేయాలని ఎస్జీఎఫ్ఐ సెక్రటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, రాజు, ఎస్జీఎఫ్ఐ సెక్రటరీ మదన్మోహన్, పీడీలు చేరాలు, సుధాకర్, ఆదినారాయణ, పీఈటీలు మల్లయ్య, వేణు, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు ప్లీనరీ జయప్రదం చేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 25, 26, 27 తేదీలలో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ పట్టణంలో నిర్వహించే డీవైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు అమలుకు నోచుకోని హామీలిస్తూ మోసం చేస్తున్నాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్న ఉద్యోగాలను ఊడదీసి అనేక మంది యువకుల్ని బజారుపాలు చేసిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంలో చూపెట్టే శ్రద్ధ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంలో చూపెట్టడం లేదని అన్నారు. స్వరాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న హామీని సీఎం నేటికీ నెరవేర్చలేదన్నారు. మద్యం టెండర్ల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంలో లేదని అన్నారు . ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు కూడా భర్తీ చేయాలని, వెంటనే డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశాలు విజయవంతం చేయాలని కోరారు. డీసీసీ మైనారిటీ సెల్ చైర్మన్‌గా ఎండీ ఫాజిల్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విద్యుత్ సీఎండీ కార్యాలయం ఎదుట

టీఎస్ యూఈఈ, సీఐటీయూ ధర్నా

నవతెలంగాణ- హనుమకొండ



విద్యుత్ సంస్థలో పనిచేసే అన్‌మాన్డ్ మీటర్ రీడింగ్ స్పాట్ బిల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ డిమాండ్ చేశాయి. గురువారం వరంగల్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ముందుగా పబ్లిక్ గార్డెన్ నుండి ర్యాలీగా బయలుదేరి ఎన్పీడీసీఎల్ గేటు ముందు బైఠాయించి ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో కొన్నేండ్లుగా పనిచేస్తున్న అన్‌మాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, హైస్కేల్ వేతనాలు ఇవ్వాలని, మీటర్ రీడర్లు,బిల్ కలెక్టర్లు, కార్మికుల కనీస వేతనాలు జీఓ 11 ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థలో ఆర్టిజన్లుగా గుర్తించే ముందుగా వీరు కూడా ఉన్నారని కేవలం ఈపీఎఫ్ సౌకర్యం లేకపోవడంతో వారు ఆర్టిజన్లుగా చేయలేదని, అనేక మంది విద్యుత్ ప్రమాదంలో చనిపోతున్నారని వారికి ఎక్స్‌గ్రేషియాగానీ, మృతిచెందిన కుటుం బాలను ఆదుకోవడం గానీ చేపట్టలేదన్నారు. యాజమాన్యం వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఇన్‌చార్జి సీఎండీ బి వెంకటేశ్వర రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. కొలగాని రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీఐటీయూ వరంగల్ నాయకులు జి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యల కోసం ఐక్య పోరాటాలు చేయా లని కోరారు. బిల్ కలెక్టర్ల తరఫున రాజేశ్వరి మాట్లాడుతూ తమకు కనీస వేతనాలు రావడం లేదని సెలవులు కూడా లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. కనీస వేతనాలు లేవని, తమ కుటుంబాలు చాలా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్‌మాన్ కార్మికుల తరఫున రవి మాట్లాడుతూ.. కిందిస్థాయి లో పనిచేసే వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. ఇప్పటికైనా కార్మికులకు సరైన భద్రత కల్పిం చాలని డిమాండ్ చేశారు. కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ మాట్లాడుతూ పీఆర్సీ సమయంలో అన్ని యూనియన్‌లు మీటర్ రీడర్లు బిల్ కలెక్టర్లు, అన్‌మాన్డ్ కార్మికుల ఊసే లేదన్నారు. కనీసం పీఆర్సి సమయంలోనైనా న్యాయం జరుగుతుందని ఆశించినా న్యాయం జరగలేదన్నారు. చనిపోయిన కార్మికులకు 10 లక్షలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో అవసరమైతే హైదరాబాద్ ట్రాన్స్‌కో వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.



ఓటరు నమోదుపై కళాజాతా..

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓ ఆదేశాల మేరకు మండలంలోని తాతయ్య పల్లిలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి 'రాగుల శంకర్ బందం' ఆధ్వర్యంలో ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. 18 సంవత్సరాలు నుండిన యువత ఓటురు నమోదు చేసుకోవాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, ఎండి రహీముద్దీన్, ఈర్ల సాగర్, కనకం రాజేందర్, రేలా విజయ్, అమ్మపాట తిరుపతి, ఉన్నతి భాస్కర్, గోల్కొండ నరేష్, కామెర దీపక్,శోభ, శ్రీలత పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం స్థానికంగా నిర్మాణిస్తున్న సమీకృత కలెక్టరేట్ పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నిర్మాణం, సుందరీకరణపై సమీక్షించారు. 15 ఎకరాల్లో రూ.59 కోట్ల45 లక్షలతో ఈ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. సెప్టెంబర్ 8న సీఎం కేసీఆర్ చేతులమీదుగా సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభం ఉంటుందని అన్నారు. పనులను అదనపు కలెక్టర్ రెవెన్యూ పర్యవేక్షించాలని, గ్రౌండ్ ఫ్లోర్ పనులను జిల్లా ప్రజా పరిషత్ సీఈవో పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు కోసం సీపీఓ చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ అంతర్గత డెకరేషన్ సంబంధించి కలెక్టరేట్ పరిపాలనాధికారి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడియో విజువల్ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సీసీటీవీ కేంద్రాల ఏర్పాటు చేయాలని అన్నారు. ల్యాండ్ స్కేపింగ్ పనులు , గార్డెనింగ్ పనులు ఆగస్టు 31 నాటికి పూర్తి చేయాలని అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, హార్టికల్చర్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో సమీకత కలెక్టరేట్లో జిల్లాకు సంబంధించిన ఫోటో గ్యాలరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సంబంధిత పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు. నీటి సరఫరా పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. సుందరీకరణతోపాటు ఇతర ఏర్పాట్లు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులపై ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, గుత్తేదారు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్, జెడ్పీచైర్మన్‌కు మీసేవా నిర్వాహకుల వినతి

నవతెలంగాణ -ములుగు

జిల్లాలోని మీ సేవలో నిర్వాహకుల సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని మీ సేవాల సంఘం జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి సతీష్ అన్నారు. జిల్లా కేంద్రంలో రాష్ట్ర మీసేవ జాక్ నాయకత్వం పిలుపు మేరకు జిల్లా స్థాయి సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేసి కలెక్టరు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ చైర్మన్ నాగజ్యోతికి వినతిపత్రం అందజేశారు. కొమురవెల్లి సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ 2010లో చాలా సర్వీసులు ఉండేవని, వాటిలో నుండి ప్రస్తుతం చాలా సర్వీసులు తొలగించారని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కమిషన్లు పెంచాలని, ప్రతీ మీసేవా యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం చెల్లించే ఏఎంసి ఫీజును రద్దు చేయాలని, స్టేషనరీ పేపర్స్ ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. మీసేవా కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మొనేపల్లి రఘువీర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా భద్రు నాయక్, సభ్యులు కదార్ల ప్రశాంత్, బుర్రి ప్రసాద్, గోల్కొండ రాజు, మదాసు రంజిత్, వేణు, జిల్లాలోని అన్ని మీసేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - ములుగు



ములుగు నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలం పెద్దాపురం, గుర్రంపేట పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఓటింగ్ తక్కువ శాతం అయినందున ఈసారి ఎక్కువ శాతం ఓటింగ్ అయ్యేలా కృషి చేయాలని బూత్ లెవెల్ అధికారులకు తగు ఆమె సూచనలు చేశారు. ఓటర్ లిస్టులో ఏటువంటి పొరపాట్లు లేకుం డా చూడాలని అన్నారు. స్విఫ్ అధికారి ఈపీ ప్రేమలత, వెంకటాపూర్ ఎమ్మార్వో తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్ట్ వల్ల మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్ బ్యాక్ వాటర్‌తో ఏటా అధిక మొత్తంలో నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మహదేవ్ పూర్ మండలం లోని అన్నారం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో రైతులు భూములను త్యాగం చేసి ఉపాధి కోల్పోయారని అన్నారు. అయినప్పటికీ స్థానిక ప్రాంత రైతులకు ఎలాంటి లాభం చేకూర్చట్లేదన్నారు. ఇక్కడి ఇసుకను అమ్ముకొని ప్రభుత్వం ఖజానా నింపుకుంటోందన్నారు. ఈ ప్రాజెక్టుతో కేవలం మంథని రైతులకే నష్టం జరుగుతుందని, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలన్నారు. మూడు నాలుగేండ్లుగా నష్టపోయిన రైతుల పంట సర్వే నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మారుమూల ప్రాంతమైన కాటారం, మహాదేవపూర్ మలహర్ మహాముత్తారం మండలాలకు కాటారం హెడ్ క్వార్టర్‌లో ఆర్డీవో కార్యాలయం, న్యాయస్థానాన్ని నిర్మించి స్థానిక ప్రజలకు అందు బాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయ్ రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ సర్పంచ్ వేమునూరి రమాదేవి, చంద్రశేఖర్, ఎంపీటీసీ దుర్గయ్య, మహాదేవపూర్ ఎంపీటీసీ సుధాకర్, ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎంపీవో ప్రసాద్, ఉపసర్పంచ్ సమ్మయ్య, వార్డ్ మెంబర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజాబాబు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

తహసీల్దార్ సతీష్‌కుమార్

నవతెలంగాణ-గణపురం

బిఎల్ఓ లు అంకితభావంతో పనిచేయాలని తహసీల్దార్ సతీష్‌కుమార్ అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నియమించిన బిఎల్ఓ లు రానున్న అసెంబ్లీ ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ఓటర్ల నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. మృతి చెందిన వారు ఊర్లో లేని వారి పేర్లు తీసివేసి 18 సంవత్సరాలు నిండిన వారి ఓటర్లను నమోదు చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వం అందించిన బిఎల్ఓల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ లు దేవేందర్, రహీముద్దీన్ పాష తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ఎంపీటీసీ

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర వెంకటరమణ రెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం విధితమే. గురువారం చెల్పూర్ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్ ఆయనను కలసి శాలువాతో సన్మానించి పూల బొకే అందించారు. ఆయనవెంట పలువురుఉన్నారు.

పోస్ట్ కార్డు ఉద్యమం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల విద్యా వనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష లోని కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ గురువారం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీఆర్పీలు సతీష్, బాణయ్య, సాయి, నాగరాజు, మహేష్, సిసిఓ రాజు ఎంఐ ఎస్ స్వాతి, మెసెంజర్ శీను పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మద్యం దుకాణాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆరోపించారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు పంట రుణమాఫీ చేస్తే బ్యాంకు వడ్డీలకు సరిపోకపోగా ఏ ఒక్క రైతుకు మేలు జరగలేదన్నారు. ప్రభుత్వం ప్రారభంలో రుణమాఫీ చేస్తే రైతులకు కొంత ప్రయోజనం ఉండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు మద్యం వ్యాపారులు భూములు అమ్ముకొని మద్యం దుకాణాలకు వేలం వేసిన సొమ్ముతో ప్రభుత్వం రుణమాఫి చేస్తే రైతులకు వడ్డీలను మాఫీ చేసే కార్యక్రమం ప్రభుత్వం చేసిందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర లేకపోగా కొనుగోలులో క్వింటాలుకు 5కిలోల నుంచి 8 కిలోల తరుగు పేరుతో దోపిడీకి పాల్పడ్డారని చెప్పారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు అందించిన సబ్సిడీ పథకాలైన డ్రిప్ ఇరిగేషన్,సబ్సిడీ విత్తనాలను ఎత్తివేసిందన్నారు. వరద బాధితులకు ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కువ ఎన్యుమిరేషన్ చేయకపోగా రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదని ఆరోపించారు.



సెకండ్ ఏఎన్ఎంల ఆధ్వర్యంలో ఉద్యోగ నోటిఫికేషన్ ప్రతులు దహనం

నవతెలంగాణ-ములుగు

సెకండ్ ఏఎన్ఎంల యూనియన్, ఏఐటీయూసీ, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేటికీ 9వ రోజు గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో సెకండ్ ఏఎన్ఎంలకు, సంబంధించిన నూతన ఉద్యోగ నోటిఫికేషన్ రద్దు చేయాలనే లక్ష్యంతో వాటి ప్రతులను దహనం చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పాయం సరోజన, కోడి సుజాత, సిలువేరు వజ్ర పాల్గొని మాట్లాడారు. 16 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న తమను రెగ్యులర్ చేయకపోవడంతో తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం అన్నారు. వయసు దాటిన దృష్ట్యా పరీక్షతో సంబంధం లేకుండా భేషరతుగా వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, కారుణ్య నియామకాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ముఖ్యమంత్రి స్పందించి ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి సెకండ్ ఏఎన్ఎంలను అందరిని రెగ్యులర్ చేయాలని కోరారు. సమ్మెకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, నెమలి నరసయ్య, జన్ను రవి, ఏక్ శంకర్, పుల్లూరి కరుణాకర్, గారలు సంఘీభావం తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు ముత్యాల రాజు, జేరిపోతుల పైడి బాబు, పాయం సరోజన, కోడి సుజాత, సిలువేరు వజ్ర,ధనలక్ష్మి, సూర్యకాంతం, సోమలక్ష్మి, భాగ్యమ్మ ,పుష్పలత, మంగ, శకుంతల, ఎల్లారీశ్వరి, చంద్రకళ, గంగ, రాజ్యలక్ష్మి, పుణ్యవతి, కవిత, సమ్మక్క, సుమలత, సులోచన, లలిత, వెంకటమ్మ, సంపూర్ణ, శ్రీలత, శారద, సరిత, సబిత తదితరులు పాల్గొన్నారు.

26న చేవెళ్ల ప్రజాగర్జన సభ విజయవంతం చేయాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజక వర్గ కేంద్రములో ఈనెల 26 నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన సభ స్థలిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈ సమావేశంలో ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4 గంటలకు చేవెళ్ల ప్రజా గర్జన సభ నిర్వహించడం జరుగుతుందనీ,ఈ సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో పాటుఏఐసీసీ ఇన్‌ఛార్జీ మాణిక్‌రావ్ థాక్రే, హాజరవుతారని అన్నారు. ఈ బహిరంగ సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను ఖర్గే విడుదల చేస్తారని సీతక్క అన్నారు. యావత్ తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై ప్రజా గర్జన సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పట్టణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ఫిబ్రవరిలో పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు భూపాలపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, కౌన్సిలర్లు భూపాలపల్లి పట్టణంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని కోరామని అన్నారు. స్పందించిన మంత్రి పట్టణ అభివృద్ధి నిమిత్తం 50 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, గతంలోనే రూ.30 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మిగిలిన రూ.20 కోట్లు టీయూఎఫ్ఐడీసీ నిధులకు పరిపాలనా పరమైన అనుమతులు ఇచ్చిరని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, నిధులను తీసుకురావడంలో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు , కౌన్సిలర్లు దార పూలమ్మ చల్లా రేణుక, ఎడ్ల మౌనిక శ్రీనివాస్, నాగుల శిరీష దేవేందర్, జక్కం రవికుమార్, సజ్జనపు స్వామి, ముంజంపల్లి మురళీధర్, ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారద నారాయణ, కురిమిల్ల రజిత శ్రీనివాస్, కోక్కుల స్వరుపారాణి, తదితరులు పాల్గొన్నారు.





బీసీల పెన్నిధి సీఎం కేసీఆర్ : ఎంపీపీ విజయ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

బీసీ పేదల పెన్నిధీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేసే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఎంపీపీ అం ఉన్నతి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏటూరునాగారం మండలానికి మంజూరు అయిన 13 మంది లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బంధును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అర్హులైన లద్ధిదారులకు ఇవ్వడం వల్ల వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధి జరుగుతుందన్నారు. రెండో విడుతలలో అర్హులైన వారికి అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక ఓట్లతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్, ఎంపీడీఓ కుమార్, ఎంపీటీసీ కుమ్మరి స్వప్న, బీఆర్ఎస్ నాయకులు కూనూరు మహేష్, కొండాయి చిన్ని, ఖాజాపాషా, ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ ఉమారాణి పాల్గొన్నారు.

కన్నాయిగూడెంలో...

కన్నాయిగూడెం మండలంలోని 10మంది లబ్దిదారులకు బీసీబంధు చెక్కులను ఏటూరునాగారం ఎంపీడీఓ కార్యాలయంలో కన్నాయిగూడెం బీఆర్ఎస్ అధ్యక్షుడు కావిరి చిన్ని కష్ణ, పల్లా బుచ్చయ్య అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీటీసీ స్వప్న అందజేశారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రం లోని తెనుగువాడ లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 38 మందిని పరీక్షించి వివిధ వైద్య పరీక్షల అనంతరం 13మంది రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. వివిధ వ్యాధుల పట్ల అవగాహనా కల్పించారు. శానిటేషన్ డ్రై డే నిర్వహించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్,హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం హేమలత, ఆశా వర్కర్స్ శైలజ, మాధవి, రుద్ర, మల్లేశ్వరి, ప్రేమలత పాల్గొన్నారు.

సూరారంలో...

మహాదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జగదీష్ ఖన్నా ఆధ్వర్యంలో గురువారం సూరారంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి రాపిడ్ టెస్ట్‌లు చేశారు. షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ మాశూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్య నారయణ, వైద్య సిబ్బంది కనక దుర్గ శ్రీదేవి, ఆశ సారక్క పాల్గొన్నారు.



కాంగ్రెస్ మైనారిటీ సెల్ భూపాలపల్లి జిల్లా చైర్మన్‌గా ఎండీ ఫాజిల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్‌గా యండీ ఫాజిల్ ఎన్నికయ్యారు. గురువారం భూపాలపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫాసిల్ కు టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి లు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫాజిల్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు, గండ్ర సత్యనారాయణ రావు, ప్రకాష్ రెడ్డి, అబ్దుల్ సోహెల్ కు కతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లిలో సత్తన్న గెలుపు ఖాయమని, అందుకు రాబోయే మూడు నెలలు అహర్నిశలు కష్టపడి పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రెస్ క్లబ్ అడహక్ కమిటీ కన్వీనర్‌గా మంతెన సమ్మయ్య..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్ నూతన అడహక్ కమిటీ కన్వీనర్‌గా మంతెన సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో టీయూడబ్ల్యూజేహెచ్-143, ఫెడరేషన్ సంయుక్తంగా జర్నలిస్టుల సమావేశం నిర్వహించింది. ప్రధానంగా ఇండ్ల స్థలాల అంశం, అడహక్ నూతన కమిటీ నిర్మాణం అంశాలపై చర్చ జరిగింది. మెజార్టీ జర్నలిస్టుల అభిప్రాయం ఆమోదం మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగా ఫెడరేషన్ అధ్యక్షుడు పరకాల సమ్మయ్యగౌడ్, కొల్లోజు రంజిత్, భూమిరెడ్డి, తిక్క ప్రవీణ్ ఎన్నిక కాగా, కమిటీ సభ్యులుగా మహమ్మద్ వలి, క్యాతం వెంకటేశ్వర్లు, మోకిడి చిరంజీవి, పాలకుర్తి మధు, బండారి రాజు, రాపర్తి పవన్, ఇమ్రాన్, మురళి, సాంబమూర్తి,చంద్రమౌళి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ అడహాక్ కమిటీ జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. సమస్యల సాధన కోసం తమవంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఈ కమిటీ ప్రెస్ క్లబ్ ఎలక్షన్స్ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.



ఇండ్ల స్థలాల కోసం ఫై మెన్ కమిటీ...

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐఅండ్‌పిఆర్ నుంచి గుర్తింపు పొందిన మూడు ట్రేడ్ యూనియన్లతో ఫైవ్ మెన్ కమిటీ వేయాలని నిర్ణయించారు. ఫై మెన్ కమిటీ ఇండ్ల స్థలాల అంశంపై తీర్మానాలు చేస్తుందని ప్రకటించారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఇవ్వడానికి ఈ కమిటీ పని చేస్తుందని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్ 143, ఫెడరేషన్ జిల్లా నాయకులతో పాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు

ఎంపీపీ గొంది వాణిశ్రీ

నవతెలంగాణ- తాడ్వాయి

బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ బంధు పథకం కోసం ఎంపిక చేసిన 25 మంది లబ్దిదారులకు రూ.25 లక్షల విలువైన చెక్కులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి లక్ష్మయ్య(డిబిసిడిఓ) ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొంది వాణిశ్రీ మాట్లాడుతూ కులవత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఎంపిటిసి కుక్కల శ్రీను, సర్పంచులు పుల్లూరి గౌరమ్మ నూశెట్టి సరిత, మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య నాయకులు రజనీకర్ రెడ్డి, సోమ నాగమ్మ, సల్లూరు లక్ష్మయ్య, శేషగిరి, రంగు సత్యనారాయణ, బందెల తిరుపతి, మహిపతి లక్ష్మీ నరసయ్య, మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీబంధు ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్

నవతెలంగాణ- తాడ్వాయి

అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీబంధు ఇవ్వాలని, తాడ్వాయి మండలంలో బీసీబంధు ఎన్నికలో భారీ అవకతవకలు జరిగాయని సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోల్లు దేవేందర్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లు దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కుల వత్తుల అభివద్ధి కోసం అందిస్తున్న బీసీ బంద్ ఎంపికలో మండలంలో భారీగా అవకతవకలు జరిగాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు, అధికారులు కుమ్మక్కై లబ్దిదారుల ఎంపిక చేపట్టారని ధ్వజమెత్తారు. మండలంలో 320 మంది లబ్దిదారుల దరఖాలు చేసుకోగా కేవలం 25 మందికి ఎంపిక చేశారని అన్నారు. ఊరుకు ఒకటి రెండు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. బీసీ బందు అప్లై చేసుకున్న అర్హులందరికీ, బీసీబందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు కూడా రెండో విడత గొర్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు అవకతవకలపై విచారణ చేపట్టి అర్హులందరికి అందేలా చూడాలని డిమాండ్ చేశారు. లేదంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి స్థానిక సర్పంచి ఇర్ప సునీల్ ధొర, మాజీ సర్పంచులు బెజ్జూరి శ్రీనివాస్, ముజఫర్ హుస్సేన్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ సాంబయ్య, నాయకులు సాదు చక్రపాణి, కల్తీ సురేష్, పాక రాజేందర్ అల్లెం సాంబశివరావు, ఎనగంటి నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధరణి ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - కాటారం

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా ట్రేసా నాయకులను ధరణి కంప్యూటర్ ఆపరేటర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధరణి ఆపరేటర్లు జిల్లా నాయకులకు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ట్రేసా నాయకులు సానుకూలంగా స్పందించి, ధరణి ఆపరేటర్లకు సంబంధించిన సమస్యలు పరిష్కారానికి తమ వంతుగా న్యాయం జరిగేలా ప్రయ త్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేసా నాయకులు మర్క రామ్మోహన్, నాగరాజు, వెంకటయ్య, ఎండి అబ్దుల్ రజాక్, ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.





ముందు జాగ్రత్తతో పంట తెగులు నివారణ

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని పొలంపల్లి గ్రామంలో రైతుల యొక్క పత్తి పంటలో వేరు కుళ్ళు తెగులును గురువారం మహా ముత్తారం ఏవో సతీష్ పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. తెగులు సోకిన మొక్కలలో ఆకుల పైనుండి కింది వరకు వడలిపోయి వేలాడుతూ ఉంటాయని, ఒక్క రోజులోనే అర్ధాంతంగా మొక్కలు చనిపోతాయని వివరించారు. భూమిలో ఉండే శిలీంద్రం ద్వారా ఈ తెగులు సోకుతుందని, దీని నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీరు కలిపిన ద్రవంను మొక్క మొదళ్ల వద్ద నేల తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. రైతులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల నూతన తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన లక్ష్మి రాజయ్యను గురువారం మండల కేంద్రంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కలికోట దేవేందర్, రైతు బంధు సమితి నాయకులు జాడి గట్టయ్య సన్మానించారు. అనంతరం కాళేశ్వరం దేవస్థానం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



బిల్లులు రాక అప్పుల పాలయ్యాం : ఎస్‌ఎంసీ చైర్మన్

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-మల్హర్‌రావు

గురువారం నవ తెలంగాణ దినపత్రిక వరంగల్ జిల్లా ఎడిసిన్ లో వచ్చిన ,చెరువును తలపిస్తున్న పాఠశాల,అనే కథనానికి ఎట్టకేలకు కొయ్యూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్ ఎంసి చైర్మన్ పంథకాని చంద్రకళ సంపత్ దంపతులు స్పందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండ లంలోని కొయ్యూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మన ఊరు మన బడిలో పనుల్లో మౌలిక వసతుల కోసం రూ.7.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇందులో పాటశాల చైర్మన్ రూ.4.60 లక్షలతో విద్యుత్, మేజర్ అండ్ మైనర్ పనులు చేసినట్లుగా ఇందుకు రూ.2.80లక్షల బిల్లులు మాత్రమే అవికూడా కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగితే వచ్చాయని అన్నారు. మిగతా రూ.1.80 లక్షలు రావాల్సి ఉందని వాపోయారు. పాఠశాలలో మన ఊరు మన బడి పనులు చేసేందుకు తమ సొమ్ములు బ్యాంకులో తనక పెట్టి డబ్బులు తెస్తే ఒకవైపు బిల్లులు సకాలంలో రాక, బ్యాంకు వడ్డీలు కట్టలేక అప్పుల పాలైయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలో కొన్ని ఎస్టీ మిషన్ చేయని పనులు సైతం చేసినట్లుగా చెప్పారు.బిల్లులు ఇప్పించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు పట్టించుకోని అభివద్ధి చేసిన బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.బిల్లులు చెల్లిస్తే పాఠశాలలో అసంతప్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

ప్రొసీడింగ్ కాపీని అందజేసిన ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి గౌడ కమ్యూనిటీ హాల్ సీడీఎఫ్ నిధుల నుండి రూ.5 లక్షల ప్రొసీ డింగ్స్ కాపీని పర్వతగిరి స్థానిక ప్రజా ప్రతినిధులకు, గౌడ సంఘానికి బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం హనుమకొండ లోని ఆయన నివాస గృహంలో అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, సంఘం అధ్యక్షుడు సారయ్య, ప్రధాన కార్యదర్శి తీగల వీరస్వామి, రంగు కుమారస్వామి, దోనికెన దయాకర్, ముంజ శ్రావణ్, బంధారపు రంజిత్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్‌గా నర్సయ్య

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండల కేంద్రం లో గురువారం మత్స్య పారిశ్రామిక సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మండలంలోని గోపన పల్లి కి చెందిన మత్స్య పారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షులు అల్లాడి నర్సయ్య ను వరంగల్ జిల్లా సొసైటీ డైరెక్టర్ గా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, గోపనపల్లి ఎంపీటీసీ సూర రమేష్, నారాయణపురం సర్పంచ్ కొత్తూరు రామ్మోహన్, గోపనపల్లి ఉప సర్పంచ్ సూర అశోక్, వివిధ గ్రామాల పారిశ్రామిక అధ్యక్షులు అశోక్, నీరటి శ్యామ్, తౌటి వెంకన్న, పూర్ణచందర్ పురుషోత్తం, చింతకాయల సమ్మయ్య, కొమరమ్మ వీరన్న, యాకలక్ష్మి, తోట్ల రాజు, బాలబోయిన యాకయ్య, దేవేందర్, దర్గయ్య, రాణి, చంద్రమౌళి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరూరికి నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరూరి రమేష్ ను మండలం లోని టి.సోమారం నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వడ్లకొండ ఎల్లగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు బూర శ్యామ్, గ్రామ సోషల్ మీడియా, యూత్ ప్రెసిడెంట్ రాపాక మధు, వార్డు సభ్యులు రాపాక రాజశేఖర్, రాపాక యాకయ్య, జంగిలి యాకయ్య, చల్ల వెంకన్న, మిట్టపల్లి కుమార్, జన్ను కిషన్, రాపాక శేఖర్, రాపాక నాగరాజు, జంగిలి సమ్మయ్య అబర్ల యాకయ్య, కమలాకర్, అబ్బదాసి రఘు, శ్రీధర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం లోని వడ్లకొండ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్, వల్లందాసు రంగయ్య, కరిమిల్ల దుర్గారావు, పట్టాపురం వెంకటరాజు, చిన్న రంగయ్య, దేవేందర్, రవి, నరుకుడు విజేందర్, డెక్క ప్రశాంత్ తదితరులు ఎమ్మెల్యే రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని జమాల్ పురం నుండి వడ్లకొండ వరకు వెళ్ళే రోడ్డు నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ రూ. 2కోట్ల 40లక్షలు మంజూరు చేసి కాపీ అందజేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ పిడుగు రేణుక, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, అనంతారం సర్పంచ్ తౌటి దేవేందర్, రైతు బంధు మండల అధ్యక్షుడు చిన్న పాక శ్రీనివాస్, నాయకులు బాల్లే మల్లేశం, కారింగుల అరవింద్, బండి దేవేందర్, జిల్లా వెంకన్న, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే రమేష్‌ను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ చేనేత ఐక్యవేదిక అధ్యక్షులుగా రాజకుమారస్వామి

నవతెలంగాణ-ధర్మసాగర్



ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన మామిడాల రాజకుమార స్వామి జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా నియామకమయ్యారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాడా రాజా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు రాజకుమారస్వామి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలపేతం చేస్తానని ఆయన తెలిపారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ పద్మశాలి కులస్తులను సంఘటితం చేస్తానని తెలిపారు. త్వరలో గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు పద్మశాలి కులస్తులకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన నియామానికి సహకరించిన జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ఆరూరిని కలిసిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ ను గురువారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన జాబితాలో మూడవసారి వర్ధన్నపేట నియోజకవర్గం నుండి ఆరూరి రమేష్ కు అవకాశం వచ్చిన సందర్భంగా గురువారం గ్రేటర్ వరంగల్ బిఆర్ఎస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు అంబాల సత్యం, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రహేల, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దామెర కృష్ణ, సింగారపు విక్టోరియా, పిడకల దివ్య, సర్వర్ బి, శిరంశెట్టి మౌనిక, తదితరులు ఎమ్మెల్యే ఆరూరిని కలిసి పూలబోకే అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణలో కవులకు, కళాకారులకు పెద్దపీట: చీఫ్ విప్ దాస్యం

కుడా చైర్మన్, కలెక్టర్, కమిషనర్ తో కలిసి జైన్ టెంపుల్, సరిగమ పార్కు పరిశీలన

నవతెలంగాణ- హన్మకొండ



తెలంగాణలో కవులకు, కళాకారులకు ప్రముఖ స్థానం ఉందని, మరీ ముఖ్యంగా ఓరుగల్లు కళలకు కేంద్రమని, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో కవులకు కళాకారులకు పెద్దపీట వస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, కలెక్టర్, కమిషనర్‌లతో కలిసి పద్మాక్షి గుడి, జైన్ టెంపుల్, సరిగమ పార్కును చీఫ్ విప్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులది కీలక భూమిక అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కవులపై , కళాకారులపై అమితమైన గౌరవమని, అందుకే కవులకు, కళాకారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. కళాకారుల కోసం ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలో రూ.75 కోట్ల తో కాళోజీ కళాక్షేత్రం ఇప్పటికే నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు ఉల్లాసాన్ని కల్పించేందుకు ఇప్పిటికే భద్రకాళీ బండ్, పబ్లిక్ గార్డెన్, డివిజన్లలో పార్కుల ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నగర వాసులకు ఉల్లాసాన్ని కల్పించేందుకు సరిగమ పార్కును సైతం అందుబాటులోకి తెస్తామన్నారు. సరిగమ పార్కును కుడా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పించి, కళాకారులకే నిర్వహణ బాధ్యతలను కళా సంఘాలకు త్వరలో అప్పగిస్తామని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కలెక్టర్, కమిషనర్, కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

నగరం ముంపు బారినపడకుండా చర్యలు



న్యూశాయంపేటలో నాలాలు, జూపార్క్‌ను పరిశీలించిన దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ

నగరం ముంపు బారినపడకుండా చర్యలు చేపడతామని ప్రభుత్వ చీఫ్ విప్ , పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేటలో ఆయన కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ , కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమిషన్ షేక రిజ్వాన్ బాషా, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు నగరం ముంపు బారినపడిన నేపథ్యంలో ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. నాలాలపై ఆక్రమణలను తొలగిస్తున్నామని, నాలాలు ఆక్రమణలు జరగకుండా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో చేపడుతామని స్పష్టం చేశారు. న్యూశాయంపేట పరిధిలో కాలనీలు ఇటీవల నీట మునగగా ఆయా ప్రాంతాల్లో పర్యటించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాలాలపై నిర్మాణాలను తొలిగించాలని సూచించారు. మొసళ్ళ, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అనంతరం భద్రకాళీ చెరువులోకి వెళ్తున్న న్యూ శాయంపేట నాలా పరిసరాలను పరిశీలించారు. నాలాల పూడికతీత, విస్తరణ పనులు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందజేస్తూ ముందుకు సాగుతున్నారని వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శాయంపేట గ్రామంలో ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి పాల్గొని ప్రతి ఒక్కరిని పలకరించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరింటికి ఏఏ పథకాలు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, 24 గంటలకు కరెంటు అందించడమే కాక, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాక చివర ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద ఆడపిల్లల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. అతిత్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను అందించనున్నట్లు తెలిపారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న అధికార పార్టీని రాబోయే ఎన్నికలలో ప్రజలు బ్రహ్మరథం పట్టి గెలిపించాలని కోరారు. అనంతరం రూ.2,99,400 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, రూ.5,05,580 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.



ఉపసర్పంచ్‌కి పరామర్శ

మండలంలోని పత్తిపాక గ్రామ ఉప సర్పంచ్ తుడుం సరోజన అనారోగ్యంతో బాధపడుతూ హజార ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జడ్పీ చైర్పర్సన్ జ్యోతి సందర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, ఉపసర్పంచ్ సుమన్, నాయకులు గుర్రం అశోక్, రాజేందర్, ప్రవీణ్, శ్రీనివాస్, శంకరాచారి, రాజ్ మహమ్మద్, రమేష్, మోహన్, సుమన్, తది తరులు పాల్గొన్నారు.

జీఎంఆర్ఎం ట్రస్ట్ సేవలు అభినందనీయం: జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా అందజేస్తున్న సేవలు అభినందనీయమని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలోని నిరుద్యోగ యువతకు జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఉచిత డ్రైవింగ్ శిక్షణ, ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల జారి కార్యక్రమాన్ని గతంలో నిర్వహించారు. డ్రైవింగ్ శిక్షణ పొందిన 15 మంది యువకులకు జారీ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లను గురువారం జెడ్పీ చైర్ పర్సన్ జ్యోతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వేసవి శిబిరంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, నాయకులు డిటి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, గుర్రం అశోక్ పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్: చీఫ్ విప్ దాస్యం

దివ్యాంగులకు పెంచిన పెన్షన్‌ల పంపిణీ

నవతెలంగాణ-సుబేదారి

అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుస్తున్నారని, దివ్యాంగుల ధైర్యం బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్‌లో దివ్యాంగులకు పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసున్న ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని, దివ్యాంగుల సాధకబాధకాలు తెలిసే వారి పెన్షన్ పెంచారన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగులు ఎన్నో కష్టాలు అనుభవించే వారిని, కనీసం పెన్షన్‌ను సైతం నోచుకోలేదన్నారు. నాడు రూ.500 పెన్షన్ ఇస్తే, నేడు రూ.4016 ఇస్తున్నారని తెలిపారు. నాడు దివ్యాంగులు ఆత్మనూన్యత తో బతికితే నేడు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల్లో సైతం దివ్యాంగులకు ప్రత్యేక కోటాను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దివ్యాంగులకు అవసరమైన రుణాలను, ఉపకరణాలను అందిస్తోందన్నారు. ప్రత్యేకంగా హాస్టల్‌లను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈసందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. దివ్యాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



దివ్యాంగుల సంక్షేమ పథకాలలో తెలంగాణ నెంబర్ వన్: ఎమ్మెల్యే పెద్ది


నవతెలంగాణ-నర్సంపేట

దివ్యాంగుల సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలించిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆసరా పింఛన్ పథకం పెంపు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ రంగంలో ముందు వరసలోకి తీసుకెళ్లి పేద, సామాన్య కుటుంబాలను ఆదుకుంటున్నారని మరింత ఆర్థిక పరిపుష్టితను సాధించడానికి సంక్షేమ పథకాలు దోహదపడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రత్యేకించి దివ్యాంగులకు మానవతాదృక్పదంతో ఆసర పింఛన్ రూ.4016లకు పెంచి అండగా నిలుస్తున్నాడని తెలిపారు.నియోజకవర్గంలో 6181 మంది లబ్దిదారులకు ఈ పెంపు పింఛన్‌ను ప్రతి నెల అందించనుందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం రూ.4016 చొప్పున రూ.2 కోట్ల 48 లక్షల 22 వేల 896 విడుదల చేసిందన్నారు.దివ్యాంగులకు చక్కటి వేదిక కోసం రూ.15 లక్షల నిధులను కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామన్నారు. దివ్యాంగులు సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సంపత్‌రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో లైన్ ఇన్స్‌పెక్టర్ మృతి

నవతెలంగాణ-సంగెం



మండలంలోని గవిచర్ల గ్రామంలో లైన్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుతోట ప్రభాకర్ గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆకుతోట ప్రభాకర్ విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్‌పెక్టర్‌గా గవిచర్ల గ్రామంలో విధి నిర్వహణ చేస్తున్నారు. ఈక్రమంలో ఈ నెల12వ తేదీన సాయంత్రం సమయంలో తన విధులను ముగించుకుని ఇంటికి వెళుతున్న క్రమంలో ఉర్సు గుట్ట దగ్గర సర్కిల్‌లో దురదృష్టవశాత్తు ప్రమాదాన్ని గురైనాడు. హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ కు చికిత్స కొరకు పంపించడం జరిగింది. చికిత్స పొందుతూ గురువారం ఉదయం 4 ప్రాంతంలో మృతిచెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అతను ఒక సంవత్సరం నుండి గవిచర్లలో లైన్ ఇన్స్‌పెక్టర్‌గా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వినియోగదారులతో కలిసిమెలిసి ఉండి మంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. కాపులకనపర్తి సెక్షన్‌లోని ప్రతి ఉద్యోగితో కలిసిమెలిసి ఆప్యాయతగా మెలిగేవారు, వారి లేని లోటు ఇటు డిపార్టుమెంట్‌కు ,అటు ప్రజలకు తీర్చలేనిదని ప్రజలు వాపోయారు. మృతుడి కుటుంబ సభ్యులను మధుసూదన్ ఎస్సీ ఆపరేషన్ వరంగల్, భిక్షపతి డిఈ వరంగల్ రూరల్, మల్లికార్జున్ డీఈ వరంగల్ అర్బన్, నరసింహారావు ఏడీఈ కాపుల కనపర్తి, తిరుపతిరెడ్డి, ఏఈ కాపుల కనపర్తి, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-శాయంపేట



ఇంటి వద్ద వంట చేయడానికి కట్టెల పొయ్యి ముట్టిస్తుండగా మంటలో పెట్రోల్ పోయడంతో చీర కొంగుకు నిప్పు అంటుకొని గాయపడగా, ఎంజీఎం లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మంద ప్రమీల (45) ఈనెల 12న ఉదయం 7 గంటల సమయంలో ఇంటి వద్ద వంట చేయడానికి కట్టెల పొయ్యి ముట్టిస్తుండగా, అందులో పెట్రోల్ పోయడంతో మంటలు ఎక్కువయ్యి చీర కొంగుకి నిప్పు అంటుకొని శరీరం భాగాలు కాలి పోయాయి. గమనించిన కుటుంబ సభ్యులు గాయపడిన ప్రమీలను 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి ప్రమీల మరణించింది. ప్రమీల కుమారుడు మంద నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఖానాపురం



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాల పాలై మరణించిన సంఘటన మండల కేంద్రంలోని మంగళవారి పేట గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మాధవ్ అందించిన వివరాల ప్రకారం అజ్మీర బిచ్చ (81) నాజీ తండా నివాసి. వృద్ధాప్య పెన్షన్ తీసుకోవడానికి ద్విచక్ర వాహనంపై మంగళవారిపేటకు వచ్చి పెన్షన్ తీసుకొని తిరుగు ప్రయాణంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బిచ్చ తలకు బలమైన గాయాలు అయినట్లుగా తెలిపారు. వైద్య నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారని, అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుని భార్య అజ్మీర వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ వ్యవహార శైలి మార్చుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి వ్యవహారశైలి మార్చుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాయలంలో నిర్వహించిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికై ఎమ్మెల్యే కోట్ల నిధులు మంజూరు చేయిస్తున్నామని చెబుతుండగా వాటిని వివిధ పనులకు కేటాయించి ఖర్చు చేయడంలో కమిషనర్ నిర్లక్షంగా వ్యవరిస్తున్నాడని ఆరోపించారు. ఉద్యోగ, కార్మికులను వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. కమిషనర్‌గా విధులు చేపట్టడం పక్కన పడేసి మెప్మా సమావేశాలంటూ కాలాయాపన చేస్తున్నాడని తెలిపారు.పట్టణంలో పారిశుధ్య పనుల చర్యలు చేపట్టడంలో కమిషనర్ ఏమాత్రం శ్రద్ధ చూపడడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులను వేధిస్తూ కమిషనర్ పైచాచిక ఆనందం గడుపుతున్నాడని విమర్శించారు. వెంటనే కమిషనర్ విధుల పట్ల విచారణ చేపట్టి ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే జోక్యం చేసుకొని మున్సిపల్ సమస్యలు పరిష్కారించాలని కోరారు. కమిషనర్ వైఖరి మార్చుకోకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు అనంతగిరి రవి, గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, కొండి మల్లయ్య, నాగరాజు ఐటిపాముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారునికి ఎమ్మెల్యే ఆరూరి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈర్ల సురేందర్ కుమారుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఈర్ల సిద్ధార్థ కు గురువారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆర్థిక సాయం అందించారు. హర్యానాలో జరుగుతున్న 13వ ఆల్ ఇండియా నేషనల్ రూరల్ గేమ్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ – 2023 పోటీలకు సిద్ధార్థ ఎంపిక కావడంతో అతని ప్రయాణ, ఇతర ఖర్చుల నిమిత్తం ఆరూరి గట్టు మల్లు మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రూ.10వేలు అందించారు.

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశము ఎంపీపీ కాగితాల శంకర్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో పిహెచ్సిలో కొత్త ఫ్యాన్లు, తలుపులు ,మరియు ప్రింటర్ మొదలగు ఇతర వస్తువులను కొనుగోలు చేసి అమర్చాలని కమిటీ తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి, ఎంపీడీవో కాసర్ల రవీందర్, సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి , లాడెళ్ల సర్పంచ్ శ్రావన్య అనిల్ ,డాక్టర్ ఉషారాణి, డాక్టర్ వనజ ,శ్రీకాంత్ సూపర్వైజర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలి

నవతెలంగాణ-కురవి

జిల్లాలోని వికలాంగులందరికీ డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎస్.డి కాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని 21 రకాల వైకల్యాల ప్రకారం లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో 5.14 మందికి మాత్రమే పెన్షన్లు వస్తున్నాయన్నారు. తెలంగాణలో 12 శాతం వికలాంగులు ఉన్నారని,జనాభా ప్రాతిపదికన పథకాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వము నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు ఐదు శాతం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ అమలు చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వికలాంగులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంతోపాటు, ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు రడం గౌరమ్మ, ముత్తినేని సీతారామయ్య,రడం సారయ్య, కర్నాటి మల్లికార్జున్, దూదికట్ల బ్రహ్మం, సత్యం, బత్తిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసిన ఇర్రి రమణారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



2023 సాధారణ ఎన్నికల బరిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు టికెట్ లభించడంతో గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి జనగామ జిల్లారైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అభినందనలు తెలిపారు. వీరి వెంట బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రెడ్డి బొడిగం చంద్రారెడ్డి, బచ్చన్నపేట గ్రామ సర్పంచి వడ్డేపల్లి మల్లారెడ్డి, బచ్చన్నపేట బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, బచ్చన్నపేట మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షబ్బీర్ అహ్మద్, బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

అడ్డుకున్న పోలీసులు, ఆందోళనకారుల అరెస్ట్


నవతెలంగాణ-పాలకుర్తి



అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం బీజేపీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు వెంటనే మంజూరు చేయాలని, దరఖాస్తు చేసిన ప్రతి కుటుంబానికి గృహలక్ష్మి పథకాన్ని మంజూరు చేయాలనే డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించగా వర్ధన్నపేట ఏసిపి పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, యాకూబ్ హుస్సేన్, బండి శ్రావణ్ కుమార్, శ్రావణ్‌లతో కలిసి భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించిన బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్, దొంగరి మహేందర్ జిల్లా కార్యదర్శి ఝాన్సీ జిల్లా అధికారప్రతినిధి గడ్డం నరేందర్, పాలకుర్తి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి కడుదుల నిరంజన్, దుంపల సంపత్, తొర్రూరు మండల అధ్యకుడు బచ్చు సురేష్, రాయపర్తి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, దేవరుప్పుల మండల అధ్యకుడు బాగాల నవీన్ రెడ్డి, కొడకండ్ల మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్, పెండ్యాల గణేష్,ధరావత్ శ్రీనునాయక్, మంచాల సుమన్, బండారి దినేష్, జక్కుల సందీప్, గారే అశోక్, తాళ్ల సందీప్ రెడ్డి, అప్పిశెట్టి సంతోష్, కొండా యాకయ్య, కడెం యాకయ్య, నర్సిహ్మా చారి, కాసాని సత్తెన్నతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో నెంబర్ వన్ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గమే అన్నింటా నెంబర్ వన్ అని ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు గానూ, 5726 మంది దివ్యాంగులకు ఆసరా పెన్షన్ రూ. 4వేల16 పెంపు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక ఆసరా పెన్షన్లు కాకుండా కొనుగోలు కేంద్రాలు, రిజర్వాయర్లు, ఎక్కువని, రోడ్లు, కళాశాలలు ఎక్కువగా నియోజక వర్గంలో ఉన్నాయన్నారు. గృహలక్ష్మి పథకంలో డివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. అనంతరం సీఎం సహాయనిధి చెక్కులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ మహిళా సమైఖ్య సంవేశంలో ముఖ్య అతిథిగా హాజరై స్వరాష్ట్ర పాలనలో మహిళా సంఘాల ఉన్నతికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో తోడ్పాటు అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, డీఆర్డీఓ రాంరెడ్డి, ఎంపిపి కందుల రేఖ, సర్పంచ్ సురేష్ కుమార్, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, రఘునాథ పల్లి మండల అధ్యక్షుడు వారాల రమేష్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, ఎంపిటిసి బెల్లపు వెంకటస్వామి, గుర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థిత్వ దరఖాస్తు సమర్పించిన డాక్టర్ కృష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ చేసేందుకు టీపీసీసీ (వైద్య విభాగం) ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి క్రిష్ణ గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గురువారం ఆయన నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావాల్సిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నెరవేర్చలేని హామీలను ఇచ్చి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నియోజకవర్గంలో ఇద్దరు మాజీ ఉపముఖ్య మంత్రి స్థాయిలోని కడియం, రాజయ్యలతో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అనేక గ్రామాలు సమస్యలతో విలయతాండవం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరూ సహకరించాలని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయడం ఖాయం : ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల



పాలకుర్తి నియోజకవర్గంలో డిసెంబర్ మాసంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ భవనంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల విస్తృత కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గంలో పేరుకే మంత్రి దయాకర్ రావు అని అభివృద్ధిలో శూన్యంఅన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మంత్రి అయి కూడా దయాకర్ రావు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.

కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈసారి ఎన్నికల్లో పాలకుర్తి ప్రజలు బీఆర్ఎస్ పాలనపై విసుకు చెందారని ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు కబ్జాలు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. పేదలకు పంపిణీ చేసిన భూములను ఈ ప్రభుత్వంలో బడా నాయకులు అక్రమాలు చేస్తూ పేదల భూములు గుంజుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలకు ఇచ్చిన భూములను మళ్లీ అప్పగించడం జరుగుతుందన్నారు. తాను ప్రజా సేవ కోసమే వచ్చానని పాలకుర్తి ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వాళ్ల కుటుంబాలకు వెన్నుదండిగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ఎస్టీ సెల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎగరేయడం ఖాయం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల తరఫున పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయని, రాబోయే రోజుల్లో ప్రజలకు అండదండగా నిలిచి, ప్రజా సంక్షేమంలో ముందు వరుసలో ఉండేది కూడా కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. స్వరాష్ట్ర సాకారం పార్టీ అధినేత్రి సోనియమ్మ దయవలనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తద్వారా ఇరు రాష్ట్రాల్లో పార్టీకి విఘాతం కలుగుతుందని సమాచారం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడం కోసం సోనియా గాంధీ నిర్ణయం మేరకే తెలంగాణ స్వరాష్ట్రం ప్రకటించిందన్నారు.

పేద, బడుగు, బలహీన వర్గాల తరఫున కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ప్రజలు ఆ లోచిస్తున్నారని, మోసకారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు నియోజకవర్గ ప్రజలు కంకణబద్ధులై రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పెరిగిన ధరలతో నిర్వాహకుల అవస్థలు

నెలనెలా వేతనాలు రాక ఇబ్బందులు - అప్పులు చేసి వండిపెడుతున్న వైనం - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు నెలనెలా బిల్లులు రాకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయి అవస్థలు పడుతున్నారు. సకాలంలో బిల్లులు అందక వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. మూడునెలలుగా ఏజెన్సీలకు బిల్లులు అందడం లేదు. ఏడు నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు రావడం లేదు మరో వైపు నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు అప్పు చేసి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. పలు పాఠశాలల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.



అమలవుతున్న తీరు...

మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు 47ఉన్నాయి. ఈ పాఠశాలల్లో దాదాపు 8 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికి మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనాన్ని వండి పెడుతున్నారు. ఇందుకు ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి స్లాబ్ రేటు ప్రకారం బిల్లులు చెల్లిస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రూ. 4.97, 6 నుంచి 8వ తరగతి విద్యార్థికి రూ. 7.45, 9 నుంచి 10 తరగతి విద్యా ర్థికి రూ. 9.45 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు ప్రభుత్వం బియ్యం మాత్రమే సరఫరా చేస్తుంది. కూరగాయలు, పప్పులు, వంట నూనె, గ్యాస్‌తో ఇతర వంట సామగ్రి ఏజెన్సీ నిర్వాహకులే సమకూర్చుకోవాలి. వీరికి సకాలంలో బిల్లులు అందకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. కిరాణ దుకాణాల్లో అప్పులు పేరుకుపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.

అందని బిల్లులతో లోపిస్తున్న నాణ్యత...

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో భోజనం తయారీలో నాణ్యత లోపిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు బిల్లులు చెల్లించాలని జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సరుకులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ప్రభుత్వం చెల్లిస్తున్న వాటికి సరిపోవడంలేదని నిర్వాహకులు పేర్కొంటున్నారు. మెనూ ప్రకారం వారంలో మూడు సార్లు కోడిగుడ్లను అందించాలి. ప్రభుత్వం ఒక కోడి గుడ్డుకు రూ.4 చెల్లిస్తుంది. కాగా మార్కెట్‌లో రూ.6 పలుకుతుంది.అలాగే కూరగాయల ధరలు చుక్కలనంటాయి. పది రోజుల వ్యవధిలో టమాట కిలో రూ. 100 కు చేరింది. ఓ వైపు మధ్యాహ్న భోజన బిల్లులు రాకపోవడం, కోడిగుడ్ల బిల్లులు ఏడు నెలల నుండి. సుమారు నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు బకాయి. వంట బిల్లులు మూడు నెలల నుండి సుమారు 24 లక్షల రూపాయలు బకాయి ఉన్నాయి. అదే విధంగా వంట వండేవారికి వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అప్పు చేసి భోజనం పెడుతున్నాం : సులోచన, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు

ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సంబంధించి బిల్లులు అందించకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తుంది. మిగితా సరకులు కిరాణా షాపుల్లో కొనుగోలు చేస్తూ అప్పుల పాలువుతున్నాం. ప్రభుత్వం ఒక కోడిగుడ్డుకు రూ. 4 ఇస్తుంది. బయట రూ. 6 ధర ఉంది. కూరగాయలు ధరలు పెరగడంతో మరింత ఇబ్బందులు పడుతున్నాం. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. భోజనం వండే వారికి రూ. వెయ్యి అందడం లేదు. ప్రభుత్వం కోడిగుడ్లతోపాటు వంట సరుకులను సరఫరా చేయాలి.

మధ్యాహ్న భోజన బిల్లులు అందిస్తాం : ఇన్చార్జి ఎంఈఓ రాములు

మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బిల్లుల విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలోనే బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యారంగ సమస్యల పై పోరాటాలు నిర్వహిస్తాం : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-తొర్రూరు

ఈ దేశంలో, రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పై సమరశీల పోరాటాలు ఎస్ఎఫ్ఐ సంఘం నిర్వహిస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వం జూనియర్ కాలేజీలో జరిగిన ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల 2వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఈ దేశంలో మతోన్మాద శక్తులు విద్యాను కాషాయకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. దానిలో భాగంగానే ఈ దేశంలో జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశ పెడుతున్నారన్నారు. జాతీయ నూతన విద్యావిధానం అమలు జరిగితే ఈ దేశంలో ప్రభుత్వం చేతులలో ఉన్న విద్యాకార్పొరేట్ల చేతులలోకి వెళ్తుతుందన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీల మనుగడకు పెను ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలు గురించి పట్టించుకునే నాదుడే కరువు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైంది అన్నారు. రాష్ట్రంలో కేజి టు పీజీ ఉచిత విద్యా అటక ఎక్కిందని, తొర్రూర్ మండలంలో పాంశాలలకు సరైన భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండల కేంద్రంలో కాలేజీలు, హాస్టల్లకు సొంత భవనాలు లేవన్నారు. తక్షణమే ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అమీర్, ప్రవీణ్, అఖిల్, యాకన్న, అనిల్, ఈశ్వర్, వినయ్, మహేష్, వనజ, మహేశ్వరి, అఖిల పాల్గొన్నారు.



మహిళా సాధికారతే సీఎం లక్ష్యం : మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళ సాధికారతే సీఎం లక్ష్యమని, ప్రతి మహిళ ఆర్థికవేత్తలుగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని బృందావన్ గార్డెన్‌లో పాలకుర్తి గ్రామైక్య సంఘాల వార్షిక మహాసభలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావుతో కలిసి మంత్రి ఎర్రబెల్లి పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనిమహిళలను డ్వాక్రా సంఘాలుగా ఏర్పాటు చేసింది ఎన్టి రామారావు అని, మహిళలను ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నది కేసీఆర్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వాలు 600 కోట్లు కేటాయించేవని, మహిళ అభివృద్ధికి సీఎం కేసీఆర్ తెలంగాణలో 20వేల కోట్లను కేటాయించి మహిళా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలను, ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తెరలేపుతుందని, 60 ఏళ్లుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. మహిళలను, పేద కుటుంబాలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 100 కోట్లతో పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశానని, మరో 10 కోట్లతో పాలకుర్తి రిజర్వాయర్ సమీపంలో ఆడిటోరియంతో పాటు పార్కును ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాసర తరహాలో బమ్మెరను అభివృద్ధి చేస్తూ విద్యాభ్యాస కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అయోధ్య, భద్రాద్రిలను అధిగమించేందుకు వల్మిడి ఆలయాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. వల్మిడి ఆలయ ప్రారంభానికి సెప్టెంబర్ 4న సీఎం కేసీఆర్ హాజరవుతున్నారని మహిళలు కుటుంబ సమేతంగా వేలాదిగా తరలిరావాలని కోరారు. పాలకుర్తి గ్రామైక్య సంఘాలకు ఐదు కోట్ల రుణ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుష్కారి శ్రీనివాసరావు,పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు గిరగాని సుధ, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ పంజా కల్పన, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం, డిపిఎం సమ్మక్క, ఓఎస్‌డి రవీంద్రరావు, ఏసీపి సురేష్, ఏపిఎం నరేందర్‌లతో పాటు సీసీలు, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, సిఏలు పాల్గొన్నారు.





ముగ్గురు దొంగల అరెస్ట్

నవతెలంగాణ బచ్చన్నపేట

తాళం వేసిన ఇళ్లలో మరియు గుళ్ళలో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగల అరెస్టు. పరారీలో మరొక దొంగ ఉన్నాడని నర్మెట్ట సి ఐ నాగబాబు తెలిపారు. గురువారం మండలంలోని చినారంచర్ల కు చెందిన అచిన సంపత్, గందమల్ల మనోజ్ , చీట కోడూరు కు చెందిన రాజు, మరియు బానపురం కు చెందిన సాయి లు స్నేహితులు. వీరు మద్యం మరియు జల్సా లకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో పోచన్నపేట, కొన్నే, సాల్వపూర్ శివారు గుళ్ళలో మరియు చినారంచర్ల కు చెందిన కొల్లూరు పుష్ప ఇంట్లో బంగారు మరియు వెండి ఆభరణాలు , నగదు దొంగిలించినారు. ఈరోజు సంపత్, మనోజ్, సాయి లను అరెస్టు చేసి వారివద్ద నుండి, తులం బంగారం, 27 తులాల వెండి, 20,000 రూపాయల నగదు స్వాధీనం చేసుకొన్నారు, చీటకొడురు కు చెందిన మాచర్ల రాజు పరారీ లో ఉన్నాడు.దొంగలని పట్టుకోవడం లో ప్రతిభ కనబరచిన బచన్నపేట ఎస్ ఐ సతీశ్, కానిస్టేబుల్ లు జమాల్, రాకేష్, శ్రీనివాస్ ల ను సి ఐ నాగబాబు అభినందించారు.

టికెట్ కోసం పొన్నాల దరఖాస్తు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ అసెంబ్లీ టికెట్ కోసం టీపీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తరఫున పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం దరఖాస్తు చేశారు. వ్యక్తిగత, రాజకీయ పూర్తి వివరాలతో భర్తీ చేసిన దరఖాస్తును గాంధీభవన్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాజీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, గిరి కొండల్ రెడ్డి, కట్ట కృష్ణ, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీలో మోసం

ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్

నవతెలంగాణ-జనగామ



బీఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్న రైతుల రుణమాఫీ అమలు మోసమని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ విమర్శించారు. గురువారం పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వడ్డీ మాఫీ చేయకుండా అసలు మాత్రమే మాఫీ చేయడం సరైనది కాదన్నారు. ఇదే కాకుండా 99వేల999 రూపాయల లోపు రుణాలు మాఫీ చేయడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు. ఆ ఒక్క రూపాయి కలిపితే రాష్ట్రంలో 34 కోట్ల రూపాయలు అవుతున్నాయని, లక్ష రూపాయల ఋణం ఉన్న రైతుల రుణమాఫీ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర బీజెపి ప్రభుత్వం దేశ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చే ప్రయత్నం చేసిందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలైన రైతులు పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం సీటు ప్లస్ 50 శాతం అదనంగా కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకువచ్చి అమలు చేయలేదన్నారు.

అదేవిధంగా విద్యుత్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్నటువంటి బడ కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల మొండి రుణాలను మాఫీ చేస్తున్నారని, రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైతుల రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేసి కేరళ రాష్ట్రం తరహా రుణ విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలనుండి రైతుల పంటలు నష్టపోయినప్పుడు ఆ ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలమైందన్నారు. రైతు పంటల బీమా పథకాన్ని కార్పొరేట్ శక్తులకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్నారు. రైతాంగ ఉద్యమంలో మరణించిన 750 రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రా తనయుడు కారుతో రైతులను గుద్ది చంపారని అన్నారు.ఈ సంఘటనలో మరణించిన రైతు కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కెసిఆర్ రైతు రుణమాఫీలో అనేక సమస్యలు, లోపాలు ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించాలన్నారు. వడగండ్ల వర్షాల వలన నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య, రామవత్ మీట్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, సాదం శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి

సిహెచ్‌సి హాస్పటల్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వవైద్యులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం మరింతగా అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ శశాంక గురువారం సందర్శించారు. హాస్పిటల్‌లో వసతులను పరిశీలిస్తూ పోస్ట్ మార్టమ్ గదిని, డైట్ షెడ్‌లను నిర్మాణం చేపట్టాలని, 108 వాహనం వచ్చేందుకు సిసి రోడ్ పనులు త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు.హాస్పిటల్ పనితీరును మెరుగు పరచేందుకు యంత్రాంగం సమిష్టిగా కృషి చేస్తూ ఓ.పి. పెంచాలన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలని, బయో మెడికల్ వృథాను గ్రామ పంచాయతీ చెత్తలో కలప వద్దని సూచించారు.హాస్పిటల్ ముందు భాగంలో వాహన రాకపోకలకు మార్పులు చేపట్టాలని వైద్యులకు సూచించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులను పలకరించి హస్పటల్‌లో వైద్యం అందుతున్న తీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులతో కలెక్టర్ శశాంక మాట్లాడుతూ హాస్పిటల్ సిబ్బంది కల్పిస్తున్న భోజన సదుపాయాల నాణ్యతగా ఉందా..? లేదా..? అని అడిగి తెలుసుకుని స్వయంగా భోజనాన్ని పరిశీలించారు. అంతకుముందు సీతంపేట నర్సరీని కలెక్టర్ శశాంక ఆకస్మికంగా సందర్శించి మొక్కలను వినియోగించని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నిర్వహణ చేస్తున్న వ్యక్తికి వేతన చేయకపోవడం పనితీరు మెరుగు పరుచు కోవాలని సూచించారు. పోచారం పంచాయతీలో బహత్ వల్లె ప్రకృతి వనంను డిఆర్‌డివో సన్యాసయ్యతో కలిసి కలెక్టర్ శశాంక సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ భూక్య మోతీలాల్‌తో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌వో శ్రీనివాసారావు, సర్పంచ్ అజ్మీర బస్సీలాల్, తహసిల్దార్ స్వాతి బిందు, ఎంపీడీవో రవీందర్, జిల్లా జనరల్ హాస్పిటల్ పర్యవేక్షకులు వెంకట రాములు, స్థానిక వైద్య అధికారులు రాజ్ కుమార్ జాదవ్, డాక్టర్ రమేష్, టిఎస్ఎంఐడిసి. డీఈ శ్రీనివాస్, పిఆర్ ఎఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ వైద్యురాలును నియమించాలని వినతి

స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో మహిళ వైద్యురాలును నియమించాలని అఖిల పక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, జె.సత్యనారాయణ, జి.సక్రు,జె.వెంకన్న, కృష్ణారెడ్డి, బి.నాగేశ్వరావు,యాకుబ్ పాష, యం.శాంతి కుమార్, ఎ.సత్యవతి, కె.సుజాత, ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ తదితరులు కోరారు.

సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి

వల్మిడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సీఎం కేసీఆర్ పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సూచించారు. గురువారం మండలంలోని వల్మిడిలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి పర్యటన పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 4వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున ఆలయ పరిసర ప్రాంతాల్లో సెప్టెంబర్ 1 నుండి 4 వరకు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమ విజయవంతంతో పాటు సీఎం పర్యటనకు పలు కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించామన్నారు. కమిటీలకు కేటాయించిన పనులను పూర్తిస్థాయిలో సమన్వయంతో కలిసి 30వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఈసమావేశంలో స్టేషన్ గన్పూర్, జనగామ ఆర్డీవోలు రామ్మూర్తి, మురళీకృష్ణ, డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, డిఎంహెచ్ ప్రశాంత్, డీఎఓ వినోద్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, ఈఈ పిఆర్ చంద్రశేఖర్, ఈఆర్ అండ్ బి హుస్సేన్, డిఎస్ఓ రోజరాణి, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా : ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేరస్తులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటామని శరత్ చంద్ర పవార్ అన్నారు.గురువారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీసు అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు.అనంతరం పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.గంజాయి రవాణా, మట్కా, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తుగా వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.షీ టీమ్స్ ఆవశ్యకత గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని,ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జో చెన్నయ్య, తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు, సీసీఎస్ డిఎస్పీ మోహన్, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

స్కాలర్ షిప్స్, ఫీజురీఎంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రవణ్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలం నుండి తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు 3500 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిపడిందని, ఈ పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పూట గడవడం కష్టమైన నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థులకు ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకోవడం తలకుమించిన భారం అవుతుందని గుళ్ళు గోపురాల పేరుతో, యాగాల పేరుతో కోట్ల రూపాయలు ధనాన్ని వృథా చేస్తున్న ప్రభుత్వాలు విద్యార్థులకు నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య గణేష్, బానోత్ మోహన్, గూగులోతు సందీప్, ఆకుల పవన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నరేందర్‌ను కలిసిన చెరుకు యాదగిరి

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పు శాసన సభ సభ్యుడు నన్నపు నేని నరేందర్ ను సీఎం కేసీఆర్ రెండవ దఫా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించి నందుకు స్వర్ణ భారత్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెరుకు యాదగిరి, అధ్యక్షులు జన్ను అనూష్ మన్ కుమార్, వరంగల్ ఎమ్మెల్యే నన్నప నేని నరేందర్ ను వరంగల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కలిసి శాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, చింతాకుల సునీల్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ లావణ్యకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని చౌటపల్లి ఎంపీటిసి మట్టపల్లి లావణ్య మామ మట్టపల్లి భీమరావు విశ్రాంత ఉపాధ్యాయుడు కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ గురువారం మతి చెందగా పర్వత గిరి మండల బి ఆర్ ఎస్ నాయకులు లావణ్య ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లూనావత్ పంతులు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ గౌరారపు ఉమ, హేట్య తండ సర్పంచ్ బాదావత్ నీలమ్మ వెంకట్ రామ్, మిట్టపల్లి మాధవరావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల మధు, సీనియర్ నాయకులు జంగిలి బాబు, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల జీవనోపాధి కల్పించడానికి రూ. 10 లక్షలు 100శాతం సబ్సిడీతో అందజేస్తున్న దళిత బంధు పథకానికి గురువారం నుండి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ దళిత బంధు దరఖాస్తులను స్వీకరించారు. ఈనెల 24 నుండి సెప్టెంబర్ 10 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉండగా, మొదటి రోజే 41 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రం 2022, 2023 సంవత్సరం మాత్రమే స్వీకరిస్తున్నామని, అంతకు లోబడి ఆదాయ దవీకరణ పత్రం సమర్పిస్తే దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు తో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, కులము, ఆదాయము, ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలతో దరఖాస్తు ఫారాన్ని పూరించి సమర్పించాలని ఎంపిడిఓ కష్ణమూర్తి తెలిపారు.

అధికార పార్టీ నాయకులకేనా దళిత బంధు



నవతెలంగాణ-చెన్నారావుపేట

కేవలం దళితుల ఓట్లు దక్కించుకున్నందుకే బిఆర్ఎస్ దళిత బంధు, పేరిట కొత్త నాటకానికి తెరతీసిందని అధికార పార్టీ నాయకులకే నా, దళిత బంధు అని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు దళిత బంధు, బీసీ కుల వత్తుల ఎంపికల్లో అవకతవకలపై మండల నాయకుడు తొగరు చెన్నారెడ్డి చేపట్టిన రెండవ రోజు నిరసన దీక్షకు ప్రకాష్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. దళిత బంధు పేరిట గత రెండు సంవత్సరాలుగా దళితులను మోసం చేస్తున్నారని అన్నారు. ఒక్క యూనిట్ ఐదు దళిత కుటుంబాలకు అప్లికేషన్ పెట్టుకోవాలని చెప్పడం దళితులను మోసం చేయడంలో ఒక భాగమే అన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి దళిత బంధు, బీసీ కుల వత్తుల ఎంపిక సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల దళిత పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి నరసింహరాములు, బిజెపి మండల ఇన్చార్జి శేఖర్, నియోజకవర్గ మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలువేరు రజిని భారతి, మంద శంకర్, సముద్రాల బిక్షపతి, వంగపండ్ల రాజు, నూనె స్వామి, రాధారపు వీరస్వామి,, సునీల్, ఆసిన్, సుభాన్, ఆకుల పెళ్లి అజయ్, వీరన్న, శరత్ తదితరులు పాల్గొన్నారు.

సమైక్య లు ఆదర్శవంతంగా ఎదగాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

బాధ్యతతో సమైక్యలు ఆదర్శవంతంగా ఎదగాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోగ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు కర్నూరి హైమ అధ్యక్షతన మ్యాక్స్ యాక్ట్ నిబంధన వలిపై గ్రామ సంఘం ప్రతినిధులకు వివోఏలకు అవగాహన సదస్సును నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సమైక్య ఆర్థిక సామాజిక సంక్షేమ కార్యక్రమాలలో పురోభివద్ధిని సాధిస్తుందని, మరింత మార్గదర్శకంగా ఆదర్శవంతంగా సమైక్య మరియు సభ్యులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుజాత మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పూర్తి చేసిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ స్కాలర్షిప్ తో పాటు ఉద్యోగ కల్పనకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా వివిధ రకాల ఉపాధి అవకాశాలను ప్రాజెక్టు ద్వారా అందిస్తున్నామని, లబ్దిదారు ఎంపికలో క్రియాశీలకమైన పాత్రను గ్రామ సంఘాలు వివోఏలు పోషించాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు ముక్కెర ఈశ్వర్, ఎర్రబెల్లి వేణుగోపాల్,సీసీ లు కట్టయ్య, మంజుల, వెంకటేశ్వర్లు, సుజాత, సమైక్య ప్రతినిధులు లక్ష్మి ,సాల్కి,సుజాత,సరోజ, ఎం ఎస్ ఏ రజిత, ఉమ, సి ఎ లు అస్మా ,మంజుల, సుధా, శ్యామ్, శరత్, మొదలైన వారు పాల్గొన్నారు.

ఐడియల్ హైస్కూల్‌లో హెల్త్‌క్యాంప్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



లయన్స్ క్లబ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో సుబేదారిలోని ఐడియల్ హైస్కూల్లో గురువారం రోజున ఫ్రీ మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ లో భాగంగా బీపీ షుగర్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని అభయ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ గౌతమ్ సహాయ సహకారంతో నిర్వహించారు ఈ క్యాంపులో చుట్టుపక్కల ప్రజలు పాల్గొని వారి ఆరోగ్య సమస్యలు డాక్టర్స్ కి తెలుపుకొని హెల్త్ చెకప్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ సభ్యులు లయన్ ఆర్ రమణారెడ్డి ,లయన్ సయ్యద్ ఇక్బాల్ మొహిద్దిన్, లయన్ సయ్యద్ శుజవుద్దీన్, లయన్ జి సత్యనారాయణ, ప్రెసిడెంట్ లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్, లయన్ ఆర్ వినోద్ ఆనంద్, ఐడియల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-శాయంపేట

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ లిబియా అన్నారు. స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. సి ఎస్ ఐ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖో ఖో క్రీడా పోటీలలో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనపరచి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. ఎన్నికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ లిబియా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జాయ్, మాథ్యూ, అనిల్ కుమార్, ప్రవలిక, రవీందర్, రాజునాయక్, అశోక్, శైలజ, మౌన్య, సుహాసిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను శర వేగంగా పూర్తి చేయండి: చీఫ్ విప్

నవతెలంగాణ- హనుమకొండ



అభివృద్ధి పనులు ఆగొద్దని, స్మార్ట్ సిటీ పనుల్లో వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో జి డబ్లు యం సి, కూడా పరిధిలో జరుగుతున్న అభివద్ధి పనులపై కుడా కార్యాలయంలో కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్రాజు యాదవ్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాష తో కలిసి గురువారం రోజున సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ... వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వ్యాప్తంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని, స్మార్ట్ సిటీ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు, డ్రైన్లు పనులను సకాలంలో పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. వారం రోజుల క్రితం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షపై జరగగా... వారంలో జరిగిన పురోగతిని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఆయా శాఖల సమన్వయంతో పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. వరదతో దెబ్బతిన్న ప్రాంతాల్లో త్వరగా సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలి. నగరం ముంపు బారిన పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంకా అవసరమైన చోట్ల అభివద్ధి పనుల ప్రారంభాలకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిర్మాణం చివరి దశలో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అన్నారు. జీడబ్ల్యూఎంసీ, కుడా పరిధిలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో మాట్లాడిన ప్రభుత్వ చీఫ్ విప్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లుల సైతం సకాలంలో అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. నగర ప్రజలకు మౌలిక వసతులు, సుందరీకరణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని ప్రభుత్వ చీఫ్ విప్ అధికారులకు సూచించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొత్త జంక్షన్ లను అభివద్ధి చేయాలని అన్నారు. పద్మాక్షి ఆలయం, జైన్ టెంపుల్, కాపువాడ నరసింహస్వామి ఆలయాలను పరిధిలో అభివద్ధి పనులను చేపట్టాలని సూచించారు. సరిగమ పార్క్, మ్యూజికల్ గార్డెన్ పనులను పూర్తి చేయాలని తెలిపారు.కుడా పనులపై కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ నిర్మిస్తున్న కాళోజి కళా క్షేత్రాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రత్యేక దష్టి కాళోజీ కళాక్షేత్రంపై ఉందని అన్నారు. కాళోజీ కళా క్షేత్రం పనుల్లో వేగం పెంచాలని, కాళోజి జయంతి నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. సీసీ, డ్రెయిన్లు పనులను సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసీ, కూడా అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఇరిగేషన్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై రైతులకు అవగాహన



నేడు, రేపు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన

నవతెలంగాణ-నర్సంపేట

వ్యవసాయ రంగంలో ఆధునిక యాంత్రీకరణ ఉపయోగం అనివార్యమైన నేపధ్యంలో రైతులు సాగు విధానంలో ఆధునిక పోకడలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, పనిముట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటల సాగుపై పెట్టుబడుల భారం విపరీతంగా పెరుగుతూ రైతులు నష్టపోతున్నారని సులభమైన పద్ధతిలో త్వరితగతిన సాగు పనులు చేపట్టడానికి యాంత్రీకరణ ఎంతో ఉపయోగపడున్నాయన్నారు. ఇందుకోసం రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై రూ.75 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిందన్నారు.ఈ మేరకు రూ.37.50లక్ష సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. 61వేల మంది రైతులకు ఈ సబ్సిడీ పరికరాలను అందజేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ అడిగిన వెంటనే ప్రత్యేకంగా నర్సంపేట రైతులకు ఇంతటి పెద్ద మొత్తంలో యాంత్రీకరణ యూనిట్లను కేటాయించడం అరుదైన అవకాశమన్నారు. రైతులు యాంత్రీకరణ పరికరాల ఉపయోగంపై ఆయా కంపెనీలు, అధికారులు అవగాహన కల్పించడానికి రెండ్రోజుల పాటు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో హాజరై రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలోనే ఇటివల అకాల వడగండ్ల వర్షాలకు పంటలు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చెక్కుల పంపిణీకి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అనంతరం క్యాంప్ కార్యాయంలో ఎమ్మెల్యే 90 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.20లక్షల విలువజేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముసళ్ళ నుండి డివిజన్ ప్రజలను కాపాడండి

కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ-హనుమకొండ



తరచూ కురుస్తున్న భారీ వర్షాల వరద నీటి ద్వారా హనుమకొండ జూ పార్క్ నుండి ముసల్లు కొట్టుకు వస్తున్నాయని అధికారులు స్పందించి డివిజన్ ప్రజలను కాపాడాలని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కోరారు. గురువారం 31 డివిజన్ పద్మాక్షి రోడ్ మారుతి కాలనీ వికాస్ కాలేజ్ హాస్టల్ న్యూ శాయంపేట బస్టాండ్ సర్కిల్ లోఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ , హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా లతో కలిసి డివిజన్ పర్యటించారు ఈ సందర్భంగా మామిళ్ల రాజు మాట్లాడుతూ డివిజన్లోని దీన్ దయాల్ నగర్ కాలనీ ,విష్ణు ప్రియ గార్డెన్ ,నంది హిల్స్ జూపార్క్ ఆ పైనుంచి వచ్చే వర్షపు నీరు డ్రైనేజీ ద్వారా జూ పార్కులో నుంచి ముసల్లు కొట్టుకు వస్తున్నాయని అవి సంచరిస్తున్న కారణంగా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని త్వరగా పట్టుకునేలా ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని కార్పొరేటర్ వివరించారు. కలెక్టర్, ఎమ్మెల్యే దాస్యం మాట్లాడుతూ త్వరగా సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం న్యూ శాయంపేట బస్టాండ్ సర్కిల్ జంక్షన్ ఏర్పాటు పరిశీలించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఎమ్మెల్యే సూచించారు.

వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంల ధర్నా



నవతెలంగాణ-వరంగల్

ఏఎన్ఎంల క్రమబద్ధీకరణపై ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారని, రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులే ఉండరని చెప్పి ఇరవై ఏండ్లుగా ఉద్యోగం చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను మోసం చేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు గురువారం ఏఐటీయూసి ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నుండి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వర కు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు .అనం తరం జీవో 2 ప్రతులను వారు దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు సెకండ్ ఏఎన్ఎంల సమ్మెకు మద్దతు తెలియజేసిన అనంతరం మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీక రించా మని చెప్పిన కేసీఆర్ అధికా రంలోకి వచ్చిన తొ మ్మిదేళ్ళ కాలంలో కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల ను పట్టించుకో లేదని అన్నా రు. గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తు న్న సెకండ్ ఏఎన్ఎంలను రాత పరీక్షతో సంబంధం లేకుండా బేషరతుగా క్రమబద్ధీక రించా లని డిమాం డ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 2 ను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక మంలో ఏఐటీయూసి వరంగల్ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జి. మునీశ్వరుడు, అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, నాయకులు దండు లక్ష్మణ్, గుండె బద్రి, గోవర్ధనా చారి, దామెర క్రిష్ణ, ఎండి. యాకోబు, జన్ను రవి, ఏఎన్ఎంల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుజాత, రజిత, విక్టోరియా, సుమలత, శ్యామల, సులోచన, చంద్రకళ, సరిత, ప్రసన్న, దేవయాని, రాధిక తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన బీఆర్ఎస్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కేంద్రం భీమారంలో జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ,విద్యారంగ సమస్యలను పరిష్కరింకాకుండా నిర్లక్ష్యం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న కాకతీయ యూనివర్సిటీ పట్ల కెసిఆర్ కక్షపూరితంగా వ్యవహరిస్తు ఏ ఒక్కనాడు కూడా సీఎం కెసిఆర్ కేయు కి వచ్చిన సందర్భించి విద్యార్థులు సమస్యలు అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవని కెసిఆర్ కి దైర్యం ఉంటే కేయూ లో వచ్చి ఓట్లు అడిగే దమ్ము ఉందా అని గత 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో విద్యార్థుల సంక్షేమానికి చేసింది ఏమీ లేదనిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తూ,రోజు రోజుకు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందని,గత 9 సంవత్సరాలుగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన వాపోయారు.. గత 3 సంవత్సరాలుగా పెండింగులో ఉన్న 5,350 కోట్ల రూపాయల ఉపకార వేతనాలను విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కొన్ని కళాశాలల యాజమాన్యాలు అప్పుల బాధతో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల ప్రసన్నకుమార్, భాష బోయిన సంతోష్ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్ యాదవ్, తంగళ్ళపల్లి రఘు, కేతరి ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, హసన్పర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు కే. కుమార్, భాను,ఎలకదుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు రాజు గౌడ్, పూర్ణచందర్, ఖాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు హరీష్, రవికుమార్ శాయంపేట మండల అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు రమేష్, రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు కుశాల్ ,పవన్, రాము నాయక్, పున్నమి చందర్ లతోపాటు జిల్లావ్యాప్తంగా 150 మంది ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు క్రీడలపై ఆసక్తి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామీణ ప్రాంతాలలోని యువతకు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతోపాటు క్రీడా సామాగ్రి కూడా అందిస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆత్మకూరు మండలంలోని 14 గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన క్రీడ ప్రాంగణాల్లో యువత క్రికెట్ వాలీబాల్, వ్యాయామ కు సంబంధించిన పరికరాలను అందజేస్తామన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవడం వల్ల మానసిక ఉల్లాసం తో పాటు దేహదారుణ్యం పెంపొందించుకోవచ్చు అన్నారు.16 గ్రామపంచాయతీలకు ఒక్కొక్క గ్రామానికి క్రికెట్ ,వాలీబాల్ కిట్టు వ్యాయామానికి సంబంధించిన డంబుల్స్ గ్రామసభలు పెట్టి యువతకు అందజేస్తామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడలపై మక్కువ కనబరచాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

అభివృద్ధికి నోచుకోని నార్లపూర్



నవతెలంగాణ-నడికూడ

బంగారు తెలంగాణ అయిందని సంకలు గుద్దుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం పరకాల పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నా అభివద్ధికి నోచుకోని నార్లపూర్ గ్రామం అని ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ళ రమేష్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. పరకాల నియోజకవర్గంలో పూరెళ్ళ రమేష్ పాదయాత్రలో భాగంగా నాలుగవ రోజు నార్లాపూర్ గ్రామానికి చేరుకుని ఇంటింటి ప్రచారం చేసి గ్రామంలో ఎటూ చూసిన సమస్యలతో నిండి పోయిందని అన్నారు. దళితుల కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు పంట పొలాల్లోకి వెళ్లి పంట అంతా నాశనం అయి రైతులు నష్టపోతున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డి, ఊర్లో సిసి రోడ్లు లేవు, వర్షాకాలం వర్షపు నీరు ఇంట్లోకి రావడం ద్వారా చెరువు లాగా మారిపోతున్న గ్రామాన్ని చూసి భయభ్రాంతులకు గురవుతున్న గ్రామ ప్రజలు ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకి ఏమాత్రం నష్టపరిహారం చెల్లించకుండ కాలయాపన చేస్తు, డబల్ బెడ్ రూమ్ లు లేవు, దళిత బందు లేదు, మొత్తానికి గ్రామాన్ని నష్టాల బాటలో నడిపిస్తున్న అసమర్థ ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించి రాజకీయ సమాధి చేసి ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. నార్లపూర్ లో ప్రారంభమైన పాదయాత్ర చర్లపల్లి, చౌటుపర్తి, ముస్తాల పల్లి, మీదుగా నడికూడ మండల కేంద్రానికి చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజు, పూలమాల, జిల్లా నాయకులు గోల్కొండ రాజేష్, నియోజకవర్గ నాయకులు కోడెపాక ప్రతాప్, శనిగారపు అభిలాష్, బోల్లె శ్యామ్, తిరుపతి, రాజు, విష్ణు, రాహుల్, అమరేందర్, చుక్క శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం




నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షులు బండి శివకుమార్, మాజీ సర్పంచ్ వంగాల బాబుతో కలిసి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణలో గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న రీతి, పథకాల పేరుతో పార్టీ ఫిరాయింపులు, బెదిరింపులు, అమలుకు నోచుకోని ప్రభుత్వ హామీలతో మోసపోతున్న ప్రజల చైతన్యం చేస్తు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలంటూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు సుభిక్షపాలకు కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలోమ పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, మహిపాల్‌రెడ్డి, ప్రశాంత్, శివశంకర్, శ్రీకాంత్, రాము, తిరుమల్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సూరిపల్లి పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండరూరల్



మండలంలోని సూరిపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సృజన్‌తేజ తెలిపారు. వరంగల్ జిల్లా లక్నపల్లిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి ఎంపికైనట్లు తెలిపారు. గుగులోత్ ఉపేందర్, బానోత్ ఆకాష్, బానోత్ అంజన్న, పాడియా రాజశేకర్, భూక్య జగన్, అంగోత్ వంశీ, జాటోత్ గణేష్, కొంకాల దినేష్, గుగులోత్ శివ, భూక్య ప్రసాద్‌లు ఎంపికయ్యారన్నారు. ఈనెల 26 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నట్లు పిఈటీ కోట రాంబాబు తెలిపారు. ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, శ్రీసివాస్, రవీందర్, జోగయ్య, రమేష్ తదితరులు విద్యార్థులు అభినందించారు.

బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-ఆత్మకూర్

బిజెపి నాయకులపై బిఆర్ఎస్ నాయకులు దాడికి నిరసనగా పరకాలలో జరిగే పట్టణ బందుకు హాజరుకాకుండా ముందస్తుగా బిజెపి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.గురువారం ఆత్మకూర్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నాయకులపై బిఆర్ఎస్ నాయకుల దాడికి నిరసనగా పరకాల బందుకు పిలుపునివ్వడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా మండలంలోని బిజెపి నేతలను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ బుచ్చిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు, ఓబిసి అధ్యక్షులు వెల్దే సదానందం, కిసాన్ మోర్చావ్ ఉపాధ్యక్షులు మన్యం రాజిరెడ్డి,రేమిడి మల్లారెడ్డి,మార్త రంజిత్,పోగుల యాదగిరి తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో ఇటీవల మృతి చెందినచిర్ర రాం మల్లయ్య కుటుంబాన్ని గురువారం నేలపోగుల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యన్ని కాంగ్రెస్ పార్టీ సంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య అందించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, వార్డు గుగిల్ల యాక లక్ష్మి అబ్బ సాయిలు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గొల్ల కొమురయ్య, కందగట్ల భాస్కర్, యూత్ నాయకులు గైని ప్రవీణ్, ఆవుల హరీష్, ఆకుల సాయి, గొల్లనకొండ నాగరాజు, ఆకుల యాకన్న, సముద్రాల శ్రీనివాస్, గుగ్గిల్ల ఎల్లేష్, గుగ్గిళ్ళ నాగరాజు, పల్లటి మహేందర్, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బయ్యారం మిత్ర బృందం చేయూత



నవతెలంగాణ-బయ్యారం

ములుగు జిల్లాలో కురిసినటువంటి భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాలు మొత్తం ముంపునకు గురై ఇల్లు కూలిపోయి ఉండడానికి ఎటువంటి వసతి లేక తినడానికి తిండి లేని ప్రజల పరిస్థితిని చూసి బయ్యారం మండలానికి చెందిన కొందరు యువకులు బయ్యారం మిత్రబృందం పేరుతో గురువారం ములుగు జిల్లా ఏటూరి నాగారం మండల కేంద్రంలో కొండాయి, చింతల్ పాడు పరిధి ఎంపీటీసీ దేవేందర్ ఆధ్వర్యంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు 60 బస్తాల బియ్యాన్ని, 60 కేజీల మంచి నూనె, 60 కేజీలు కందిపప్పు, 60 కేజీలు ఉప్పు పాకెట్స్, 60 కేజీల ఉల్లిగడ్డలు, 60 కేజీల ఉక్కారవ్వ, 60 సేమియా పాకెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు తుడుం రాజేష్, చల్లా గోవర్ధన్, కొమిరె జనార్దన్, శెట్టి థామస్, మందుల గణేష్, ఎచ్చు రమేష్, జినక లక్ష్మణ్, చంటి, సోమవరపు రవి, మంద ఉమేష్, పోతురాజు రాజశేఖర్, మరికంటి నరేష్, పోతురాజు కృష్ణ, మట్టే రాజేష్, బానోత్ దేవేందర్ నాయక్, మబ్బు ప్రశాంత్, నందిపాటి సురేష్, కేదాస్ గిరిబాబు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరికృష్ణ

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికష్ణ, గంట్లకుంట సీనియర్ నాయకులు చెరుకు సత్యం, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం వినోద్ గౌడ్ అన్నారు. గురువారం గంట్లకుంట గ్రామంలో చేపట్టిన యూత్ గ్రామ కమిటీ ఎన్నికకు వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్యకర్తలు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కలిసి సమన్వయంతో పని చేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతన గ్రామ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా కన్నె సంతోష్, ఉపాధ్యక్షులుగా చింతల రాకేష్, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ శ్రీకాంత్ నాయక్, సహాయ కార్యదర్శిగా మల్లెపాక గోపి, సలహాదారుగా రాపోలు ఉమేష్, కోశాధికారిగా గుర్రం దేవరాజ్, ఎన్ఎస్‌యూఐ గ్రామ అధ్యక్షుడిగా అన్నెబోయిన ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా ఉండాడి నరేష్, ప్రధాన కార్యదర్శిగా చెడిపాక ప్రమోద్, యూత్ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చెరుకు రాజేష్, ఎన్ఎస్‌యూఐ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మరాఠీ రాకేష్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, కొండ్రాతి శ్రీనాథ్, మండల యూత్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, గంట్లకుంట వార్డు సభ్యులు ముత్తినేని సోమన్న, కన్నె సతీష్, గులాం జిలాని, ముక్కావల సంతోష్, సాయిని ఉమేష్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.


పశువులలో గాలి కుట్టు వ్యాధి నిరోధక టీకాల

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఆవులు మరియు గేదెలలో గాలి కుట్టు వ్యాధి మరియు నట్టల నివారణ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి పశు వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలి కుట్టు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని, పశువులకు సీజన్‌గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మౌనిక, ప్రశాంత్, రాజేందర్ పాల్గొన్నారు.

ముస్లిం కుల అధ్యక్షులుగా సబిల్‌జి

నవతెలంగాణ-నరసింహుల పేట



మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ముస్లిం కుల అధ్యక్షులుగా మహమ్మద్ సబీల్ అహమ్మద్ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఖాజా మొహీనుద్దీన్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్ భాష, కార్యదర్శిగా మొహమ్మద్ షఫీ, కోశాధికారి మొహమ్మద్ అతవుర్ రెహమాన్ మరియు కమిటీ మెంబరు మొహమ్మద్ ఖాదర్ హుస్సేన్ మరియు మహిమూద్, శంషొద్దీన్, షరీఫ్ మరియు ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం నాయకులు తెలిపారు.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, ఎంపీడీవో రఘురామకృష్ణలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్యాలయ సహాయకుడు బోయిని నరసయ్య సిద్దమ్మ దంపతులకు పదవి విరమణ ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగజ్యోతి మాట్లాడుతూ ప్రతి శాఖలో పని చేసిన ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, ఆ శాఖలో కలిసి పని చేసినన్ని రోజులు మంచితనం, మర్యాద కలిసి పని చేసిన స్నేహభావం ఎల్లకాలం గుర్తింపబడుతుందన్నారు. కార్యాలయంలో పనిచేసిన విధివిధానాల్లో తమకంటూ మంచితనం సంపాదించుకున్నారని నరసయ్య సేవలను, మండల శాఖ సంబంధిత అధికారులు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సూపరిండెంట్ శ్రీనాథ్ రెడి, పంకజ, కృష్ణకుమారి, నితిన్ కుమార్, పదవి విరమణ పొందిన నరసయ్య కుటుంబ సభ్యులు అరుణ శ్రీనివాస్, జ్యోతి వేణు, కుమారులు కోడళ్ళు భాగ్యలక్ష్మి శ్రీధర్, స్రవంతి శ్రీకాంత్, రేవతి లక్ష్మన్ ప్రసాద్, మనవలు, మనవరాలు, బంధువులు పాల్గొన్నారు.

ప్రత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు...

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : డాక్టర్ అనిల్

నవతెలంగాణ-నర్మెట్ట

ప్రత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్అనిల్ అన్నారు.నర్మెట్ట మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో జాగృతి ప్రాజెక్టులో బాయిర్ క్రాప్‌సైన్స్ కంపెనీ,యల్డిసి ఆధ్వర్యంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ మాట్లడుతూ రైతులకు ప్రత్తిలో వచ్చు గులాబి రంగు పురుగు యొక్క యాజమాన్యం గురించి రైతులకు వివరించారు అదేవిధంగా రైతుల యొక్క ప్రత్తి పంటలను గమనించడం గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నదని రైతులు విత్తిన45 రోజుల నుండి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగాకర్షక బుట్టలు అమర్చి వరసగా 3 రోజులు బుట్టలలో 8 తల్లిరెక్కల పురుగులు పడడం గమనించిన లేదా 10%శాతం గుడ్డిపూలు లేదా 10% శాతం పురుగు ఆశించిన కాయలు గమనించిన వెం టనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి, గుడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి,మందులు ఉదయం 10గం లోపు గాని సాయత్రం 7 గంలోపు గాని పిచికారీ చేయాలని సూచించారు. గులాబీ రంగు పురుగు నివారణకు ప్రొఫెనో ఫాస్ 2 మి.లీ లేదా క్లోరోఫైరిఫాస్ 2.5 మి.లీ లేదా ఇమా మెక్టిన్ బెంజోఏట్ 0.5 గ్రా లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా క్వినాలోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి కొట్టాలని, పంట చివరి దశలో క్లోరోఫైరిఫాస్ సైపర్ మెత్రిన్ 2 మిలీ లేదా ప్రొఫెనోఫాస్, సైపర్ మెత్రిన్ 2 మిలీ లీటరు నీటికి కలిపి కొట్టాలని సూచించారు. అదేవిధంగా బేయర్ క్రాఫ్ సైన్స్ రీజనల్ మేనేజర్ వి. రాజశేఖర్ మాట్లాడుతూ పంటలో లింగాకర్షక బుట్టలు పెట్టుకొని సరైన స స్యరక్షణ చర్యలు చేపట్టి పంటలో గులాబి రంగు పురుగు నివరించుకొని మంచి నాణ్యమైన ప్రత్తి తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ సహాయ అధికారి ఎస్. బీనా ఎల్డిసి కంపెనీ ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేష్ మాట్లాడుతూ పత్తి నాణ్యత కాపాడుకొని మంచి దిగుబడి పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాఫ్ సైన్స్ మేనేజర్ డి.లక్ష్మి నారాయణ, మండల వ్యవసాయ అధికారి డి. సంతోషిని ,వ్యవసాయ విస్తరణ అధికారి బి.అనిత, ప్రధాన రైతు ఎమ్.వెలంగన్ రెడ్డి, బి.చిన్నపరెడ్డి, టి.సుమన్ రెడ్డి, డి.చిన్నపరెడ్డి, జి.జోజిరెడ్డి, బి.పాపిరెడ్డి, ఎమ్.సంపత్, బి.బాల్ సింగ్,170 రైతులు పాల్గొన్నారు. 160 మంది రైతులకు ఉచితంగా 10 చొప్పున లింగాకర్షక బుట్టలు పంపిణీ చేయడం జరిగింది.



విభేదాలు విస్మరించండి... విజయాన్ని కాంక్షించండి...

గులాబీ అభ్యర్థి గెలుపే లక్ష్యం - అభయం ఇస్తున్న అండగా ఉంటా - అసమ్మతీయులకు ఎమ్మెల్సీ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్



గులాబీ దళంలో ఎన్ని విభేదాలు ఉన్నా విస్మరించాలని మానుకోట గులాబీ అభ్యర్థి విజయాన్ని కాంక్షించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని మీకు అభయమిస్తున్న మీకు అండగా నేనుంటా తొందరపడవద్దు అని అసమతి వర్గీలను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు బుజ్జగించారు. గురువారం మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ నుంచి గులాబీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ మూడోసారి బానోత్ శంకర్ నాయక్‌ను ప్రకటించారు. ఈ క్రమంలో గత కొంతకాలంగా కొంతమంది గులాబీ నాయకులు ఈసారి శంకర్ నాయక్ టికెట్ వద్దంటూ అసమ్మతి గళం వినిపించారు. నియోజకవర్గంలో అందరు అభిప్రాయాలు సర్వేలు, గణాంకాలు పార్టీ నాయకుల అభిప్రాయాలు తీసుకున్న అనంతరం వారి మెజార్టీ అభిప్రాయం మేరకే సీఎం కేసీఆర్ మానుకోట అభ్యర్థిగా శంకర్ నాయక్‌ను ప్రకటించారు. ఈక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన కొంతమంది అసమ్మతినేతలు రవీందర్ రావుని కలిశారు. ఇంత కాలంగా తాము పార్టీలో ఉండి పార్టీ విజయానికి కృషి చేశామని ఇప్పుడు మమ్మల్ని ఏం చేయమంటారని అడిగారు. అసమ్మతినేతల అభిప్రాయాలని ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. మీరు ఎవరు తొందర పడవద్దు అని ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.మీకు అండగా నేనుంటానని హామీ ఇస్తున్నాను అని రవీందర్ రావు వర్గీయులను ఎవరైనా వేధించిన అక్రమ కేసులు పెట్టిన సహించేది లేదు ఖబర్దార్ అని అన్నారు. నెల్లికుదురు ఎస్సై పచ్చి అవినీతిపరుడు లంచగొండి అని ఆయన టిఆర్ఎస్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్ తరలించి కూర్చొ పెట్టారని ఇది సమంజసం కాదని అన్నారు. తాను ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మానుకోట నియోజకవర్గంలో ఎందరో ఉద్యమకారులు పార్టీ కార్యకర్తలు ప్రతినిత్యం పార్టీ గెలుపు కోసం పనిచేశారని హైదరాబాద్ జిహెచ్ఎంసి మునుగోడు హుజూర్నగర్ ఎన్నికలలో తనతో పాటు పార్టీ గెలుపు కోసం పని చేశారని అన్నారు. అందులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు చాలామందికి దక్క లేదనేది వాస్తవం అని అన్నారు. తాను కేసీఆర్ ప్రభుత్వంలో కీలకంగా ఉన్నానని అన్ని విషయాలు కేసీఆర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారందరికీ న్యాయం చేస్తానని అన్నారు. మానుకోట నియోజకవర్గంలో ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నదని ప్రజా వ్యతిరేకత కూడా ఉన్నదని ఈ పరిణామాలను దష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావాలంటే మానుకోటలో పార్టీ జెండా ఎగరాలన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి దివ్యాంగుల క్షీరాభిషేకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

సీఎం కేసీఆర్ తెలంగాణలో దివ్యాంగులకు పింఛన్లను అంది స్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఉప్పరపల్లి గ్రామ ఇన్చార్జి సర్పంచ్ ఎలబోయిన సారయ్య అన్నారు. గురువారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో దివ్యాంగులకు పెంచిన 4016 రూపాయలను అందజేశారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పరపల్లి వార్డ్ మెంబర్స్ మంచాల శంకర్, బండారు వెంకన్న, గ్రామ అధ్యక్షులు మంచాల ఏకరాజ్యం నాయకులు బండారు గోపీనాథ్,అల్లి బీరయ్య,తండా అనిల్, బ్రహ్మచారి, కంకల శ్రీనివాస్, పబ్బతి నారాయణమ్మ, దివ్యాంగులు వీరయ్య, బోనగిరి భద్రయ్య, సాయిలు పాల్గొన్నారు.



వికలాంగులకు అండగా సీఎం కేసీఆర్

తొర్రూర్‌రూరల్ : అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగులకు అండగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటున్నారని ఫత్తేపురం వికలాంగుల సంఘం అధ్యక్షుడు గూడెల్లి రామకృష్ణ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వికలాంగులపెన్షన్ రూ. 3016 నుండిరూ. 4016లకు పెంచడాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు ఎలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడెల్లి జకరయ్య, విశాల వెంకటఒడ్డి, సంఘం ఉపాధ్యక్షులు ఓంకార్ రెడ్డి, జూకాంటి వెంకన్న, గూడెల్లి యాకయ్య, భద్రయ్య, తిరుపతి, వీరమల్లు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఉషా దయాకర్ రావు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని గుమ్ముల బండ తండ గ్రామ ప్రజలు ఆరాధ్య దైవంగా పూజించే తీజ్ వేడుకల్లో గురువారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, మార్కెట్ చైర్మన్ రాము, గ్రామ సర్పంచ్ గుగులోత్ మంజుల, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికి ప్రతీక తీజ్ ఉత్సవాలు

పెద్దవంగర : బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు తీజ్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు అన్నారు. మండలంలోని పడమటి తండాలో నిర్వహించిన బంజారా తీజ్ బతుకమ్మ ఉత్సవాలకు గురువారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





సేవాలాల్ మేరమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తరతరాలుగా లంబాడి ప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ సుఖసంతోషాలతో, ఆరోగ్యాలతో ఉంచాలని, పెళ్లి కాని బంజారా ఆడబిడ్డలకు మంచి వరుడు దొరకాలని సేవాలాల్ మేరమ్మ దేవతలను కొలుచుకుంటూ జరుపుకునే పండుగ బతుకమ్మ తీజ్ ఉత్సవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ విజయ సోమన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మెర బోయిన రాజు, గ్రామపార్టీ అధ్యక్షురాలు ధరావత్ బుజమ్మ, డైరెక్టర్ కుందూరు కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ రమేష్,పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, ఉపసర్పంచ్ ధరావత్ వినోద గణేష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా అంజయ్య, తండా యూత్ అధ్యక్షుడు బానోత్ మైబు పాల్గొన్నారు.

ఈ ఎన్నికలు కేసీఆర్ వర్సెస్ తెలంగాణ ప్రజల కొట్లాట : ఎమ్మెల్యే ఈటెల

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మాటలకి చేతలకు సంబంధం లేని వ్యక్తి కేసీఆర్ అని, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ వర్సెస్ తెలంగాణా ప్రజల కొట్లాటగా భావించి పట్టుబట్టి, కట్టుగా కేసీఆర్‌ను ఓడించాలని ఎన్నికల కమిటీ చైర్మన్, జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజూరాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్ రావు అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల స్థాయి సమావేశం జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపి జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు చేస్తే నాయకులైనటువంటి వారు ఈవేదికలో ఉన్నారని, పెద్దపెద్ద నాయకులమని, తానేదో రాగానే గెలుస్తారని ప్రచారం జరుగుతుందని, ఇదే నియోజకవర్గంలో ఏ గొప్ప నాయకుడిని చెపతున్నారో ఆనాడు తెలంగాణ ఉద్యమంలో మట్టి కరిపించినామని ఈటెల గుర్తు చేశారు. గొప్ప వాళ్ళంటే నియోజకవర్గం ప్రజలేనని వర్ణించారు. కేసీఆర్ ఏలుబడిలో ఎంత పెద్ద పర్సనాలిటీలైనా, కేసీఆర్ చెప్పిందే చేయాలే తప్ప, ఆయనను కాదని ఒక్కపని చేసే నాయకూడా ఆహొదా ఆపార్టీలో లేదన్నారు. తాను కడియం, హరీష్ రావు తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగా మంత్రులైనప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కమిటీ నేపథ్యంలో ప్రభుత్వమే ఇల్లు కట్టించాలంటే సాధ్యం కాదని, వారికున్న జాగాల్లో కట్టుకునేందుకు జీవో ఇవ్వాలని చర్చలు జరిపితే, ఉద్దండులం, తమకు అనుభవం ఉన్నప్పటికీ తామిచ్చిన టువంటి సలహా గాలిలో కలిసిపోయిందని అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ 1994 నుంచి 2004 దాకా 10 సంవత్సరాల మంత్రిగా చేసిన కడియం శ్రీహరి 2014లో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటైనాక మళ్ళీ ఉప ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా చేసి తన నియోజక వర్గానికి కనీసం ఒక్క డిగ్రీ కళాశాల తేలినటువంటి మేధావి కడియం శ్రీహరి అని అన్నారు. 30 ఏళ్లలో ఒకటి కాకపోతే మరొక పదవిలో ఉండి, స్టేషన్ ఎన్కౌంటర్ అనే పదాన్ని రాష్ట్రంలో విస్తత ప్రాచర్యం తెచ్చిన పెద్ద నాయకుడు కడియం శ్రీహరిని వర్ణించారు. చదువుకున్నా. సమాజ అభ్యున్నతికి పాటుపడుతూ అవినీతి లేదని మాడుతుతున్న కడియం నియోజక వర్గంలో ఎంబీబీఎస్, పీజీ, కనీసం డిగ్రీ కళాశాల కూడా తేలిని అసమర్ధుడని అన్నారు. 2010లో ఇక్కడే కడియం శ్రీహరి ఓడిచ్చామన్న సంగతి మరవొద్దని, గెలుస్తానని భ్రమలో ఉన్నానని, వాళ్ల పార్టీలోల్లే ఒడిస్తరని, కెసిఆర్ అహంకారపూరితుడైతే, అంతకంటే రెట్టింపు అహంకారి కడియం అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ తనకు తనకే వ్యతిరేకంగా రాసే ఏ పేపరైనా వారికి ఇండ్లు ఇవ్వమని, హక్కుల్ని హరిస్తున్నరని, పొరపాటున మరొక్కసారి కేసీఆర్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ ప్రజలకు ఏమి మిగలదని, కథానాయకులై ప్రజలను చైతన్యవంతులను చేసి దళిత బంధు, గిరిజన బంధు, మూడెకరాల భూమి, 3 లక్షల గొర్రెలు ఏవని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి, రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని హితవు పలికారు. రాష్ట్ర, జిల్లా నాయకులుగుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, ఆరుట్ల దశమంత్ రెడ్డి, కర్ణాటక ఎమ్మెల్యే పాటిల్, విజయ రామారావు, కపిలావాయి దిలీప్ కుమార్, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకన్న, కో కన్వీనర్ అయిలోని అంజిరెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్ రెడ్డి, రడపాక ప్రదీప్, రాజేశ్వర్ రెడ్డి, మండల, బూత్, శక్తి కేంద్ర అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కరించని ప్రభుత్వంకు బుద్ధి చెప్తాం


ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం

నవతెలంగాణ-నర్మెట్ట

విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం అన్నారు. స్థానిక మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారం చూపడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని విమ ర్శించారు. రాబోయే ఎన్నికల్లో పరిష్కారం చూపని బీఆర్ఎస్ నాయకులను ఎన్నికల్లో తరిమికొడతామని అన్నారు. చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తాం అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం భ్రష్టు పట్టించింది అన్నారు. విద్యారంగం పట్లా మంత్రికి ఎమ్మెల్యేలకు సరిగ్గా అవగాహన లేదని చిత్త శుద్ధి లేదని అన్నారు. ఇప్పటికీ మోడల్ స్కూల్‌లో వసతులు లేవని అన్నారు. అదే విధంగా ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌లో అధికారులు లేరని వార్డెన్ నరేందర్‌నీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వార్డెన్ ఒక్క రోజు కూడా హాస్టల్‌లో ఉండటం లేదని అన్నారు. జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారులు వార్డెన్‌లతో కుమ్మకై విద్యార్థులను మోసం చేస్తున్నారు అన్నారుజ అదే విధంగా హాస్టల్‌లో మరుగుదొడ్లు ఉపయోగంలో లేవని అన్నారు. పక్కన ఉన్న ఎమ్మెల్యే కానీ జిల్లా కలక్టర్ హాస్టల్‌నీ మోడల్ స్కూల్‌నీ సందర్శన చేస్తే సమస్యలు తెలుస్తాయని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రాతిరం తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుగులోతు నెహ్రూ నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక విశ్రాంతి భవనంలో ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కూడా కాంగ్రెస్సే అని కాంగ్రెస్ హయాంలోనే అందరికీ న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. త్వరలో రాతిరం తండా గ్రామపంచాయతీ పరిధి నుండి 50 మంది పైగా నెహ్రూ నాయకత్వంలో చేరబోతున్నారని అన్నారు.

బలరాం నాయక్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశాడని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేకపోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఓటు బ్యాంకు పెరిగిందని రాబోయే రోజుల్లో మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ తార్ సింగ్ బావి గ్రామ శాఖ అధ్యక్షుడు నాయక్ ఆకుల నాగయ్య, ఓరిపెల్లి యాకయ్య, రత్నపురం వెంకన్న, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని క్లబ్ ప్రతినిధులు అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ ఏడవ రీజియన్ చైర్ పర్సన్ లయన్ రాపాక విజయ్ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు లయన్ బాశెట్టి హరి ప్రసాద్ సౌజన్యంతో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా చంద్రయాన్ త్రి సఫలీకతం సందర్భంగా పాఠశాల విద్యార్థులచే త్రివర్ణ పతాకం చేతబూని, భారతదేశ శాస్త్రజ్ఞులను పొగుడుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్లు ఆమంచ మధుసూదన్, చైర్ పర్సన్ లయన్ పార్సి కమల్ కుమార్ గుప్తా, దస్తగిరి, అయిత సంతోష్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్, అధ్యక్షులు బత్తిని సురేందర్, కార్యదర్శి గౌరిశెట్టి అనిల్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీజేపీ పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన దౌపాటి ఉప్పలయ్య వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మృతిచెందగా గురువారం ఆకుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేక రామ్మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యత కుటుంబానికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ నాయకులు కొమురయ్య, ఉప్పలయ్య, నరసింహ, శ్రీను, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

జీకే తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని అమ్మాపురం శివారు జీకే తండా కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండలంలోని జీకే తండా గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, నాయకులు కాందాడి అచ్చిరెడ్డి,జూలూరి జగన్‌ల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా అజ్మీరా రమేష్,పార్టీ ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ గోపాల్,ఉపాధ్యక్షులుగా భానోత్ సుధాకర్, సహాయ కార్యదర్శిగా గుగులోతు జగన్ యూత్ అధ్యక్షులుగా అజ్మీర రమేష్, ఉపాధ్యక్షులుగా బానోత్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ ఉదయ్, మహిళా అధ్యక్షురాలుగా భానోత్ జ్యోతి, ఉపాధ్యక్షురాలుగా అజ్మీర పద్మ, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ హరిత,పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడంలో గ్రామ కమిటీల పాత్ర కీలకమని, పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఝాన్సీరెడ్డి నాయకత్వంలో పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు.నియామకానికి సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్ రెడ్డి, హామీయా నాయక్, రామ్ రెడ్డి, సోమశేఖర్, అశోక్ రెడ్డి, అరవింద్, బానోత్ మంగ్య, బానోత్ శ్రీను, హేము,రాజేందర్, ఇట్ల,గోపాల్, వెంకన్న, జనార్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జాబిల్లి చేరిన వేల మురిసిన సెయింట్ జాన్స్ హై స్కూల్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలో సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో దక్షిణ ధ్రువం పై దిగిన తొలి దేశంగా చంద్రయాన్-3 గమనం నిన్నటి రోజున విజవంతం కావడంతో, ఈరోజు స్థానిక సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో మువ్వన్నెల జెండా రెపరెపలాడిస్తూ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ కిరణ్ కుమార్ రెడ్డి ఇస్రో సాధించిన విజయం ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసిందని, విద్యార్థిని విద్యార్థులు చిన్నప్పటి నుండే ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని కలలను సాకారం చేసుకోవాలని చెబుతూ సైంటిస్టుల విజయానికి గురుగా కేక్ కట్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నాగెల్లి పెద్ద కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో స్థానిక సిపిఎం నాయకులతో కలిసి గురువారం భాధిత కుటుంబానికి క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు. కొండయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతిని కుటుంబానికి రెడ్ స్టార్ యూత్, సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తోందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, రెడ్ స్టార్ యూత్ నాయకులు వి.వెంకటేశ్వర్లు, సిహెచ్. ఎల్లయ్య, యం.నాగమణి, వి.కొండయ్య, వి.వీరభద్రం, డప్పు శ్రీను, సిహెచ్. కొండల్ రావు, కె.నరేష్, యూ.కార్తీక్, వి.అశోక్, యం.కొండయ్య, ఉపేందర్, కృష్ణ, కె.రాంబాబు, వి.సాయి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అధ్వర్యంలో నివాళులు...

అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నాగేల్లి పెద్ద కొండయ్య చిత్ర పటానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.కొండయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మనోధైర్యం అందించారు. నివాళులు అర్పించిన వారిలో అ పార్టీ నాయకులు అనిల్, నాగరాజు, శ్రీను, రాంబాబు, నరసింహారావు,వెంకన్న తదితరులు ఉన్నారు.

జస్ట్ ఫర్ లీవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో దుపట్లు పంపిణీ

నవతెలంగాణ-గార్ల



జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాల భవన్ లోని అనాథ విద్యార్థులకు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గండి సీతారాం-గీత దంపతుల చేతుల మీదుగా గురువారం దుపట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ వ్యక్తిగత స్వార్థం నిండుకున్న ప్రస్తుత రోజుల్లో పరులకు సహాయం చేయాలన్న మంచి ఆలోచనతో జస్ట్ ఫర్ లీవింగ్ అనే సంస్థను ఏర్పాటు చేసుకుని 8 సంవత్సరాలుగా పేదలకు, అనాథలకు, వృద్దులకు సేవలు చేస్తున్న ఆ సంస్థ వ్యవస్థాపకులు సీతారాం-గీతాలను అభినందించారు.పరులకు సేవ చేయాలనే దక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకొని సమాజానికి తనవంతు సేవాలందించాలని కోరారు.యూనియన్ నాయకులకు, పాఠశాల యాజమాన్యానికి సీతారాం దంపతులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బుడాన్, సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, జె.శ్రీనివాస్, ఆర్‌సియం చర్చి ఫాదర్ దిలీప్, స్థానిక జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిరా సమక్షంలో గురువారం లింగాల ఘన్పూర్ మండలంలోని ఏనేబావి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయ డైరీ చైర్మన్ యిట్టబోయిన కనకయ్య. బి.చెంద్రయ్య. రాజు. సురేష్, భాస్కర్, ప్రకాష్‌లు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, సర్పంచ్ విజయమనోహర్, నాయకులు దిలీప్ రెడ్డి, భీమా రాజు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి



ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
సీఐటీయు జిల్లా కమిటీ డిమాండ్.
కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయు) ఆధ్వర్యంలో గురువారం రోజున ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య మాట్లాడుతూ ఆశాల సమస్యలనుపరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పారితోషకం పేరుతో ఆశాలను శ్రమ దోపిడీకి గురిచేస్తూ కనీస వేతనం ఇవ్వడం లేదనీ అన్నారు ఆశాలకు ఉద్యోగ భద్రత లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంత వరకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో పట్టణాలలో ప్రతి 1000 మంది జనాభాకు ఒక ఆశా వర్కర్ ను నియమించాలని ఈ సందర్భంగా ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే. కల్పన రాజేశ్వరి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో నిరుపేదలకు వైద్య సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు అందించడంలో ,కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యం అందించాము అని ఆమె అన్నారు.కానీ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించడం లేదనీ ప్రభుత్వం స్పందించి మాకు ఫిక్స్ వేతనం నిర్ణయించి చెల్లించాలని, 25 లక్షల ప్రమాద భీమా సౌకర్య కల్పంచాలన్నారు. అవసరమైన 35 రిజిస్టర్ లు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని, పెండింగ్ లెప్రసీ, ఎండిఏ మరియు ట్రేనింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. కరోనా సమయంలో రిస్క్ అలావెన్స్ లు 19 వేలు చెల్లించి,అర్హులైన ఆశాలను ఎఎన్ఎంలుగా ప్రమోట్ చేయాలని,ప్రసూతి సెలవులతో కూడిన వేతనం చెల్లించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీవాణి ,రమ, ఎలీషా ,డి సుమలత, లీల, ఈ .శోభ ,సంధ్య ,సునంద, కే పద్మ సుకన్య, యాకూబి, నవమణి తదితరులు పాల్గొన్నారు.

కోమటిపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ పరిధిలోని భీమారం -కోమటిపల్లి గ్రామా రైతులకు ఓకే ట్రాన్స్ఫర్మర్ ఎన్నో ఏళ్ళుగా ఉండడం వల్ల... కోమటిపల్లి గ్రామ రైతులకు వోల్టేజ్ సరిపోక రైతులు నానా ఇబ్బందులకు గురయ్యేవారు గ్రామ రైతులు, ప్రజలు నాయకులు, కార్యకర్తల విజ్ఞప్తి మేరకు 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు కోమటిపల్లి రైతుల ఎన్నో ఏళ్ల కరెంటు సమస్యను వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యేఆరూరి రమేష్ చొరవతో రైతుల బాధను అర్థం చేసుకొని అదనపు ట్రాన్సుర్మర్ ఎర్పాటుచేయడం జరిగింది అలాగే కోమటిపల్లి రైతుల ఎన్నో ఏళ్ల కరెంటు సమస్యని తీర్చిన ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన అదె గ్రామనికి చెందిన నమిండ్ల ప్రతాప్ పరామర్శించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కోమటిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు నమిండ్ల రవి నామిండ్ల అరుణ్ నామిండ్ల రవీందర్ పోగుల రమేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

బంజారాలకు ప్రతీక తీజ్ ఉత్సవాలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

బంజారాలకు ప్రతీక తీజ్ ఉత్సవాలని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అక్కల్ చేడ గ్రామంలో బంజారాలను నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల్ శ్రీనివాస్ రెడ్డి,మండల అద్యక్షులు గోపాల్ నాయక్,బాణోత్ లక్ష్మణ్ నాయక్,బీసీ సెల్ జిల్ అద్యక్షులు ఓర్సు తిరుపతి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,మాజీ ఎంపీపీ చింతల సాంబరెడ్డి,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్,ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మల పెల్లి సందీప్, పురుషోత్తం సురేష్,యువజన కాంగ్రెస్ మండలనాయకులు మైధం రాకేష్ , జోరు వీరయ్య, పోలేపల్లి బిక్షపతి, యువతి యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై వున్న వ్యతిరేఖతే కాంగ్రెస్ కు అనుకూలం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పై ఉన్నతీవ్ర వ్యతిరేఖతే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అనుకూల పవనాలు వీస్తున్నాయనీ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ అన్నారు.మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలన లో ప్రజాభివద్ధి చేస్తూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటే, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల పాలనలో అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని తాఖట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో అధికార పార్టీ, వర్ధన్నపేటలో స్థానిక ఎమ్మెల్యే మీద ఉన్న ప్రజా వ్యతిరేక విధానాలే వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అనిల్ ధీమా వ్యక్తం చేశారు.

బీసీలు ఐక్యంగా ముందుకెళ్లాలి



నవతెలంగాణ-కాజీపేట

బీసీలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడడానికి బీసీలందరూ ఏకమై ఐక్యమత్యంగా బీసీ రాజ్యాధికారం కొరకు పాటుపడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ అన్నారు. కాజీపేట మండలం ఫాతిమా నగర్ నందు గల వైష్ణవి గ్రాండ్ హోటల్ నందు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ కుల సంఘాలు బీసీ సంఘాల విస్తతస్థాయి సమావేశం గురువారం నిర్వహించరు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీసీలపై దోపిడీ అణిచివేత జరుగుతుందని, అగ్రవర్ణ కులాలు అధికారం కొరకు బీసీ కులాలను వాడుకొని అధికారంలోకి వస్తు బీసీలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధిక జనాభా బీసీ కులాలే ఉన్నప్పటికీ సీట్ల కేటాయింపు విషయంలో సమన్యాయం చేయకుండా అగ్రవర్ణ కులాలకు సీట్లు కేటాయిస్తూ రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ బీసీ కులాలను వాడుకొని అధికారంలోకి వచ్చి బీసీలను చిన్న చూపు చూస్తున్నారు. అన్ని రంగాలలో బీసీ కులస్తులు ముందున్నప్పటికీ రాజకీయంగా అగ్ర కులస్తులు బీసీలను చిన్న చూపు చూస్తున్నారు. ప్రజల కోసం జాతి కోసం ఉద్యమం చేసిన వారు ప్రజల గుండెల్లో నిలిచిపోతారని వారిని ఆదర్శంగా తీసుకొని బీసీలు రాజకీయంగా ఎదగడానికి బీసీ కులాలు ఒకటవ్వాలని, బీసీల ఐక్యతను చాటడానికి సెప్టెంబర్ 10న హైదరాబాద్ నందు నిర్వహించే బీసీ సింహ గర్జన సభకు గ్రామ గ్రామాల నుండి బీసీ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి తమ సత్తాను చూపించాలన్నారు. కులానికి ఒక సీటు బీసీల ఓటు నినాదంతో బీసీల గెలుపు కొరకు ముందుకు వెళ్దామని, మహానుభావులను ఆదర్శంగా తీసుకొని బీసీ రాజ్యాధికారం కొరకు కషి చేద్దాం అన్నారు. రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలు పెరుగుతున్నాయని, వాటి ఆరికట్టడానికి ప్రజలందరికీ సమన్యాయం జరగడం కొరకు అమెరికా లాగా ఒకటి లేదా రెండు సార్లు పోటీ చేసే హక్కు తీసుకురావాలన్నారు. కెసిఆర్ వారసత్వాలకి టికెట్లు కేటాయించి బీసీలకు అన్యాయం చేస్తున్నారని, మంత్రి పదవులను సైతం అగ్రకులస్తులకు అధికంగా కేటాయించి మిగతా కులస్తులకు అన్యాయం చేశారన్నారు. బీసీల పట్ల కక్ష సాధింపులు చూపుతున్న పార్టీలకు బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల జిల్లా అధ్యక్షులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

త్వరలోనే పిఆర్ సి ఐఆర్‌లు వస్తాయి



నవతెలంగాణ-ధర్మసాగర్

త్వరలోనే తెలంగాణ గవర్నమెంట్ నుండి పి ఆర్ సి ఐ ఆర్ లను ఇప్పించేందుకు కషి చేస్తామని పిఆర్టియు మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కరుణాపురం గ్రామంలోపిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పిఎస్ కరుణాపురం, పిఎస్ రెడ్డిపల్లి పిఎస్ పెద్ద పెండ్యాల,యుపిఎస్ ఎలుకుర్తి , పిఎస్ కేశవ నగర్ పిఎస్ కాశ గూడెం పిఎస్ జానకిపురం పి ఏ సి క్యాతంపల్లి ,జెడ్పిహెచ్ఎస్ మరియు పిఎస్ నారాయణగిరి పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో పిఆర్సి ఏర్పాటు , గౌరవప్రదమైన ఐఆర్ ఇప్పించడం జరుగుతున్నది. కోర్టుకేసు తో సంబంధం లేకుండా ప్రమోషన్లు నిర్వహించబడతాయని, ఆగస్టు మాసంతానికి పెండింగ్ బిల్లులు పూర్తిచేయబడతాయని, ధర్మసాగర్ మండలం లో ఇంటి అద్దె పంపు పెంపు జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జాన్ సింగ్, రాష్ట్ర బాధ్యులు బండ రమేష్ కేశవరెడ్డి జిల్లా బాధ్యులు నరేష్ సూర్య ప్రకాష్ శ్యామ్ సుందర్ రెడ్డి కుమారస్వామి మరియు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని విజయవంతం చేసినారు.

జోగిని కుటుంబాలకు పెన్షన్ అందించాలి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో ఉన్న గ్రామాలలో జోగిని,మాతంగి, బసివిని,శివసత్తుల పేరుతో గ్రామాలలో కడు దుర్భర జీవనం గడుపుతున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నెల వారి పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ మహేందర్ జీ కి జోగిని, బసివిని,మాతంగి, శివసత్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ప్రభుత్వం మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో జోగిని లకు,నెల వారి పెన్సన్ విధానాన్ని అమలు చేశారని గుర్తుచేశారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జోగిని కుటుంబాలకు పెన్సన్ విధానాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.గ్రామాలలో ఇతర కుటుంబాలతో వివక్షత ఎదుర్కొంటు సొంత కుటుంబాలలో సైతం అవమానాలు బరిస్తూ గ్రామాలలో పూజారులుగా ఉంటున్న వీరికి ప్రభుత్వం వెంటనే నెల వారి పెన్సన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్,మేకల అనిత,బహుజన పూజారుల సంక్షేమ సంఘం నాయకురాలు బౌతు రాధ,భాగ్య,బండారి సమ్మక్క, దుర్గం పుష్పలత, అయిలమ్మ,వసంత,రజిత,స్వరూప, అడేపు రమ,నక్క అయిలమ్మ ,రజిత,జాడి మాధవి,రమ్య,హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ఉనికి చర్ల లోని సర్వే నంబర్ 324 ప్రభుత్వ భూమిని అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పంచాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని విలీన గ్రామమైన పుణ్యక్షేర్ల గ్రామంలో సర్వే నంబర్ 324 ప్రభుత్వ పంచరాయి భూముల్లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో దాదాపు 60 మంది ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకోవడానికి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో స్థానిక పోలీసులు వారిని నివారించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అమ్మే హక్కు లేదని, కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వమే ప్రభుత్వ భూములను వేలం పాటలు నిర్వహించి,అమ్మి వేయడం ఎంతవరకు సబబని దుయ్యబట్టారు. ఈ ప్రాంతంలో అవసరమైతే ప్రభుత్వ ఆఫీసులో కట్టడాలకు ఉపయోగించాలి గాని, ప్రైవేట్ కూడా లేఅవుట్ చేసి అమ్మడం సరికాదని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరాన్ని హెచ్చరించారు. అర్హులైన ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఈ ప్రాంతంలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోల్కొండ కుమార్, మండల నాయకులు విమల, ధార ప్రమీల, శ్యామ్, సత్తమ్మ, పెంట సక్సేన, వాసాల సారయ్య,అంబాల కుమార్,కార్యకర్తలు,నిరుపేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రయాన్ విజయోత్సవ వేడుకలు







నడికూడ:

చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం జయహెూ చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి లు కేక్ కట్ చేసి విద్యార్థులతో కలిసి చంద్రయాన్ -3 విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని చేపట్టి, జయహెూ భారత్, జయహెూ చంద్రయాన్, జై ఇస్రో, శాస్త్రవేత్తలకు జై, భారత్ మాతాకీ జై అంటూ పాఠశాల ఆవరణం దద్దరిల్లేలా నినాదాలు చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ భారతదేశం మరోసారి తన సత్తాను చాటిందని, అమెరికా, చైనా, జపాన్ వంటి అగ్రదేశాలకు కూడ సాధ్యం కాని పనిని భారతదేశం చేసి చూపించిందని అన్నారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం అయ్యిందని, విక్రమ్ ల్యాండర్ చంద్రుడి, దక్షిణ ధ్రువం పై అడుగుపెట్టి ప్రపంచ చరిత్రలో చంద్రునీ దక్షిణ ధ్రువం పై అడుగుపెట్టిన మొట్టమొదటి దేశంగా భారతదేశం నిలిచిందని అన్నారు. చంద్రయాన్- 3 విజయానికి అహర్నిశలు కషిచేసిన ఇస్రోకు, శాస్త్రజ్ఞులకు అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండ భారతదేశ హితం కోసం కోరే భారతీయులందరికీ కూడ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు కేకు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, బాబురావు, పరిషవేని జ్యోతి, ఐఆర్పి రమేష్ ఆయాలు అరుణ, సుశీల మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకశిల హైస్కూల్ లో..

హనుమకొండ చౌరస్తా

ప్రతి భారతీయుడు గర్వించదగిన సందర్భం. చంద్రుడి దక్షిణ దవం పై అడుగుపెట్టిన మొదటి దేశంగా చరిత్ర సష్టించిన మన భారతదేశం ప్రతిష్టాత్మక చంద్రయాన్ - 3 మిషన్ ఘన విజయాన్ని పురస్కరించుకుని కె.యు.సి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హైస్కూల్ లో చంద్రయాన్ - 3 విజయోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చంద్రబింబం ఆకారం తో ముస్తాబై వచ్చి చంద్రయాన్-3 రేఖా చిత్రప్రదర్శన ప్లకార్డులు ప్రదర్శించారు. జయహెూ భారత్, జయహెూ ఇస్రో, జయహెూ చంద్రయాన్ -3 వంటి నినాదాలతో పాఠశాల ఆవరణం మార్మోగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, చంద్రుని దక్షిణ దవంపై చంద్రయాన్ - 3 విజయవంతంగా ల్యాండ్ చేయించి, చారిత్రాత్మక విజయం సాధించిన మన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేస్తూ, వారి నిర్విరామ కషిని కొనియాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షించారు. భావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశం గర్వపడే విజయాలను సాధించాలని, అందుకొరకు ప్రతి విద్యార్థి ఇప్పటి నుండే చదువు పట్ల శ్రద్ధాసక్తులు కలిగి, నిరంతర శ్రమ, సాధన చేయడం ద్వారా మాత్రమే అనుకున్న శిఖరాలకు చేరగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాద్యాయని ఉపాధ్యాయులు వేణుగోపాల స్వామి, శ్రీకాంత్, కర్ణాకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట:

ఇస్రో శాస్త్రవేత్తల ప్రయోగం సక్సెస్ కావడం జాబిల్లి దక్షిణ ధ్రువం పై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత రికార్డు సష్టించడంతో మండల కేంద్రంలోని నవోదయ పాఠశాలలో గురువారం విద్యార్థులతో జై హెూ ఇస్రో ఇండియా ఆకతిలో కూర్చొబెట్టి ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మామిడి పథ్వీరాజ్ మాట్లాడుతూ చంద్రయాన్ 3 సక్సెస్ గా ల్యాండ్ కావడం హర్షించదగ్గ విషయమనీ అన్నారు. గత నెల 14న ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుండి ఎల్ వీఎంఎం చంద్రయాన్ 3 ను మూసుకొని నింగిలోకి దూసుకెళ్లిన వ్యోమెనౌక 41 రోజుల సుదీర్ఘ ప్రయాణం అనంతరం చంద్రమాన దక్షిణ దవం పై సురక్షితంగా విక్రమ్ ల్యాండర్ బుధవారం సాయంత్రం అడుగు పెట్టడంతో భారత కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలుమూలల వ్యాప్తి చెందాయన్నారు. ఈ ఘటనను పురస్కరించుకొని ఇస్రో ఇండియా పేరుతో విద్యార్థులతో ఆకతి నిర్వహించినట్లు తెలిపారు. మానవజాతి చరిత్రలో భారతదేశ కీర్తి ప్రతిష్టలకు విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రమాన దక్షిణ ధ్రువం పై దిగడం ఇప్పటివరకు ఏ దేశానికి సాధ్యం కాని విజయమని అది మన దేశానికే సొంతమైందని ఆనందం వ్యక్తం చేశారు.

చెన్నారావుపేట:

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్-3 విజయవంతమవడం చరిత్రలో అత్యంత అద్భుత విజయమని కేజీబీవీ, విద్యార్థులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కేజీబీవీ విద్యార్థులు, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చంద్రయన్ - 3 ప్రయోగ నమూనాను తయారుచేసి విజయోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, బుధవారం సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్ విక్రమ్ చంద్రుడి దక్షిణ ధవంపై సాఫ్ట్ ల్యాండ్ అయ్యింది. దీంతో ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచింది. చంద్రుడి పై మన తొలి అడుగు పడింది. ఇది మన పయనానికి దారి తీస్తుంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు అంకురార్పణ జరిగిందన్నారు. ఇది భారత జాతి గర్వించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమారాణి, ఏపీఎం ముక్కెర ఈశ్వర్, మండల సమైక్య ప్రతినిధులు, సీసీలు కట్టయ్య, వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావు, మాధవి, ఉదయ్ కుమార్, మమత, రవికుమార్, మురళి, రవీందర్ ,మోహన్, కష్ణ, జూనియర్ అసిస్టెంట్ జహీద్, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి:చంద్రయాన్- 3 విజయోత్సవ సంబరాలను ఎల్కతుర్తి మండల కేంద్రంలో గల ఆల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యయులతో, కలిసి విద్యార్థులు చంద్రయాన్-3 నమూనాను తయారు చేసి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంనట్ కార్తీక్ రావు మాట్లాడుతూ చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం 140కోట్ల భారతీయుల అందరికీ గర్వకారణమైన విషయమని చంద్రుని దక్షిణ దవంపై ఏ దేశము ప్రయోగించని విధంగా, భారతదేశ శాస్త్రవేత్తలు కషి చేసి చంద్రుని దక్షిణ దవంపై పరిశోధనలు చేయడానికి ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం గర్వించ దగ్గ విషయంఅన్నారు .ఇది మన శాస్త్రవేత్తలకు వారి కషికి చిరస్మరణీయ విజయం అని అమెరికా, చైనా రష్యాల తరువాత అంతరిక్ష ప్రయోగాలలో నాల్గవ స్థానం మనదేశం సాధించి ముందు ముందు అంతరిక్ష ప్రయోగాలలో ప్రథమ స్థానం, సాధించడానికి మొదటి అడుగుగా మన భారత ప్రధాని నరేంద్ర మోడీ యొక్క ప్రోత్సాహంతో, సాధించిన విజయం ఇదే స్ఫూర్తితో మన శాస్త్రవేత్తలు అంతరిక్ష రంగంలో అనేక విజయాలు సాధించాలని ఆల్టిట్యూడ్ పాఠశాల విద్యార్తిని విద్యార్థులు ఉపాద్యాయిని ఉపాద్యాయులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మాలలకు టికెట్ ఇవ్వకుండా అణచివేస్తున్న పార్టీలకు బుద్ధి చెబుతాం

నవతెలంగాణ- హనుమకొండ

రాష్ట్రంలో మాలలకు టికెట్లు ఇవ్వకుండా రాజకీయంగా అణిచివేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ హెచ్చరించారు. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2009లో ఏర్పాటైన ఎస్సీ డీలిమిటేషన్ నియోజకవర్గల్లో స్టేషన్ఘన్పూర్ వర్ధన్నపేట అసెంబ్లీ స్థానాలు వరంగల్ పార్లమెంటు స్థానాలు ఉండగా వర్ధన్నపేట నుండి 2009 లో కొండేటి శ్రీధర్ 2014లో ఆరూరి రమేష్ 2018 లో కూడా ఆరూరి రమేష్ ఎమ్మెల్యేలు అయ్యారని 2023 లో కూడా ఆరూరి రమేష్ కి టిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇచ్చారని ఆ పార్టీ మాలలకు ఎందుకు ఇవ్వడం లేదో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు స్టేషన్ఘన్పూర్ లో వరుసగా మూడుసార్లు తాటికొండ రాజయ్య 15 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహించగా ప్రస్తుతం కడియం శ్రీహరి కి టిఆర్ఎస్ పార్టీ టికెట్ వచ్చిందని పార్లమెంట్ విషయానికి వస్తే ఇప్పటివరకు మాలలకు అవకాశం ఇవ్వలేదని అనేక రాజకీయ పదవుల్లో కూడా మాలలకు ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధానంగా వరంగల్ లో మాలల్ని రాజకీయంగా ఎదగనీయకుండా రాజకీయ పార్టీలు అణగదొక్కుతున్నాయని రాబోయే ఎన్నికల్లో మాలలకు సరియైన ప్రాతినిధ్యం ఇవ్వని పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బాబురావు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, నాయకులు గంపల శివ ,కొండ నరసింహ సాంబయ్య ,రవి, ప్రసాద్ ,సంపతి ,రఘు రామ్ కుమార్ శంకర్, మాధవి, అనిత ,రమేష్, కమల, జ్యోతి, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- హనుమకొండ

కెసిఆర్ ప్రభుత్వం రెండు పర్యాయాలుగా హామీ ఇచ్చి నిర్లక్ష్యం చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షులు వెలగందుల రాజు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షులు వెలగందుల రాజు మాట్లాడుతూ 2014లో తెలంగాణ ఏర్పాటు క్రమంలో మరియు 2018 లో కూడా కేసీఆర్ ప్రభుత్వం వైశ్యులలో గల నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని రెండుసార్లు మేనిఫెస్టోలో పెట్టారని అది ఇంతవరకు అమలుకు నోచుకోలేదని అన్నారు .కావున వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులలో ఎంతో మంది పేదవారినప్పటికీ వారికి ఎలాంటి సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేద వైశ్యులందరికీ డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని వైశ్య బంధు ,వైశ్య కళ్యాణ లక్ష్మి మొదలైన ప్రభుత్వ పథకాలను ఆర్యవైశ్యులకు వర్తింపజేయాలని జనాభాలో ఆరు శాతం ఆర్యవైశ్యులకు దామాషా ప్రకారం రాబోయే ఎన్నికలలో రాజకీయ పార్టీలన్నీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొదుమూరి రమేష్ నోముల హరినాథ్ బజ్జూరి సురేంద్రనాథ్, అనంతుల కేదారి ,అఖినపల్లి రవి ,మాడిశెట్టి శ్రీనివాస్ ,కొడిమాల వీరయ్య నాగమల్ల మధుకర్ ,సిద్ది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

సెకండ్ ఏఎన్ఎంల మండల సంఘం



నవతెలంగాణ-నెల్లికుదురు

సెకండ్ ఏఎన్ఎంలను కాంట్రాక్టు పద్ధతి రద్దుచేసి తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్ఎంలు మంగళపల్లి రజిత, కె.రమ, ఎం. ఉపేంద్ర, రామ నర్సమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణకు సెకండ్ ఏఎన్ఎంల పనులు ఎవరితో చేయించవద్దు అని వినతిపత్రాన్ని అందించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్ములను సెకండ్ ఏఎన్ఎంలుగా సుమారు 16 సంవత్సరాల క్రితం కాంట్రాక్ట్ బేసిక్‌లో తీసుకున్నారని మేము ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్నామని వీటితో పాటు అదనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలలో భాగస్వాములమై ప్రతి ఒక్క పని చేస్తున్నామన్నారు. మేము 16 సంవత్సరాల నుంచి ఎన్నో రకాల పనులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు మాకు వయసు మీద పడిందని మాకు పరీక్షలు నిర్వహిస్తామని అనడం సరైనది కాదన్నారు. మేము కొన్ని ఏళ్ళ క్రింద ఇందులో చేరామని దాని ఆధారంగానే మమ్ములను రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి రెగ్యులరైజ్ చేసి పరీక్షలు రద్దుచేసి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సోర్స్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు ఉపేంద్ర, రమాదేవి, రాజారమణి, వసంత, మాధవి, రేణుక, విమలాదేవి ఉన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన ప్రిన్సిపల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-ఇనుగుర్తి

నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలానికి గతంలో ఎమ్మార్వో గా పని చేసిన అభిద్ అలీ బదిలీ పై వెళ్లగా,ఇటీవల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణ గారిని ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఇంటింటి సర్వేలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటింటి సర్వేలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి.లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా పై పోలింగ్ స్టేషన్ల వారీగా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి బిఎల్‌వోతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఇంటినెంబర్ లేని ఇండ్లల్లో ఉన్న ఓటర్లు నమోదు కొరకు పక్క ఇంటి నెంబర్తో నమోదు చేయాలన్నారు. మృతుల ఓటర్ల తొలగింపులో మరణ ధ్రువీకరణ పత్రము ప్రాతిపదిక కాదని తెలియజేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓట్ల నుండి 1000ఓట్ల వరకు నమోదయి ఉంటారని వారిలో కనీసం 30 మంది అయిన 18 సంవత్సరముల వాళ్లు ఓటరుగా నమోదై కనిపించాలన్నారు.జిల్లాలో గూడూరు మండలం ఊట్ల గ్రామం కేసముద్రం మండలం ఇనుగురి,అప్పరాజుపల్లి, చిన్న ముప్పారంలోని పెద్దతండా, నెల్లికుదురు మండలంలోని నైనాల మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జంగిలిగొండ మాదాపురం ఇస్లావత్ తండా ఉన్నాయని 18 సంవత్సరంలో ఓటర్లు నమోదును పక్కాగా చేపట్టాలన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్లో పరిధిలోని 250 కుటుంబాలకు సుమారు 800 ఓట్లు పైగా ఉంటాయని ప్రతి ఓటు వివరాలు బిఎల్ఓ దగ్గర తప్పనిసరిగా ఉండాలన్నారు.దివ్యాంగుల ఓటర్లను గుర్తించాలని పోస్టల్ బ్యాలెట్కు వారు దరఖాస్తు చేసినప్పుడు సదరు దరఖాస్తు పేరు ఓటర్ల లిస్టులో తప్పనిసరిగా ఉండి తీరాలన్నారు ఈనెల 21 నుండి సెప్టెంబర్ 19వ తేదీ వరకు నెలరోజుల కాలపరిమితి ఉన్నందున ఇంటింటి ఓటర్ నమోదు సర్వే పక్కాగా చేపట్టలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా అధికారులు హైమావతి నర్మద తాసిల్దార్లు ఎంపీడీవోలు బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత దళిత బంధు పథకంను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో రెండో విడత దళిత బంధు పథకమును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రెండో విడత దళిత బంధు పథకం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దళిత బంధు పథకానికి అర్హులు అయిన వారిని త్వరితగతిన గుర్తించాలన్నారు.మండలాల వారీగా లబ్ధిదారుల నివేదిక రూపొందించి ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లాలని శాసనసభ్యుల పరిశీలన అనంతరం అర్హులైన వారి నివేదిక ఇవ్వాలన్నారు.నివేదిక సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి సన్యాసయ్య, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ అధికారి బాలరాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనగామ అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ ఉండాలి : నిర్మల

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణలో జనగామ గడ్డ కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని లక్ష్యం కెసిఆర్ మదిలో ఎప్పటికీ ఉండేదని మూడు ముక్కలాట అభ్యర్థుల కన్నా కెసిఆర్ జనగామ బరిలో ఉంటే ఈ ప్రాంతం ఎంతో అబివృద్ధి చెందగలదని తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ పేరుతో ఉద్యమం కొనసాగించిన ప్రస్తుత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు నందినిర్మల రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలో బచ్చన్నపేట మండలంను ప్రతి సమావేశంలో కరువు సమస్యపై కేసీఆర్ పలుమార్లు చెప్పేవారని, జనగామ గడ్డపై ఎనలేని ప్రేమాభిమానం ఉందని, గజ్వేల్ , కామారెడ్డి నుండి పోటీ చేయకుండా జనగామ నుండి బరిలో నిలబడి జనగామ ప్రాంతాన్ని రూపురేఖలు మార్చేలా అభివృద్ధిలోకి తీసుకురావాలని, జనగామ ప్రజలు కోరుతున్నారని జనగామ నియోజకవర్గముకు చెందిన తెలంగాణ ఉద్యమ కార్యనిర్వాహకులు నందినిర్మల స్పష్టం చేశారు. జనగామ జిల్లాను పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని, జనగామ జిల్లా కు కృషి చేసిన కేసిఆర్ జనగామ ఎమ్మెల్యేగా ఉంటే జనగామ అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందగలదని భావిస్తున్నట్లు తెలిపారు. బచ్చన్నపేట మండలం జిల్లాలోనే పెద్ద రెవిన్యూ మండలం, జనాభాలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ కనీసం కాలేజీ ఏర్పాటు చేయలేకపోయారని, ప్రస్తుతం మళ్ళీ వస్తున్న ఎన్నికల్లోను ఒకపక్క పల్లా, మరోపక్క పోచంపల్లి, నియోజకవర్గ నాయకులలో వ్యతిరేక అభిమానం పొందిన ముత్తిరెడ్డి లను పక్కకు పెట్టి జనగామ ప్రాంతాన్ని అభివద్ధి చేయడం కోసం జనగామ నుండి బరిలో కెసిఆర్ ఉంటే జనగామ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందగలదని నందినిర్మల కోరారు.

ప్రగతిపథం కాఫీ టేబుల్ బుక్ పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ ప్రగతి పథం, కాఫీ టేబుల్‌బుక్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిగ్రామ పంచాయతీలను కార్యదర్శులకు గురువారం జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, నీటిపారుదల శాఖ, పరిశ్రమల శాఖ, వైద్యశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ, పట్టణ మౌలిక సదుపాయాల శాఖ, ఐటీ శాఖ, ఆర్థిక శాఖ, వివిధ శాఖలలోని ప్రగతి వివరాలు పొందుపరిచిన పుస్తకాలు తెలంగాణ ప్రగతి పథం టేబుల్ బుక్‌లను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఈ యొక్క ప్రగతి పథం పుస్తకాన్ని పంచాయతీ కార్యదర్శులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ నాయక్, ఎంపీవో మల్లికార్జున్, సూపరిండెంట్ సీతారాం నాయుడు, పంచాయతీ కార్యదర్శులు కారోబార్‌లు పాల్గొనడం జరిగింది.

పివిఆర్ పాఠశాలలో చంద్రయాన్-3పై ఉపన్యాసం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామ సమీపంలో పివిఆర్ పాఠశాలలో చంద్రయాన్-3 విజయోత్సవాలు పై విద్యార్థులుచే ఉపన్యాసాలు గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం చంద్రయాన్3 ల్యాండింగ్ కార్యక్రమాన్ని తిలకించారు.దీనిపై విద్యార్థులు డిబేట్ నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీలతరెడ్డి, కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

సక్సెస్‌లో తొర్రూర్ ముద్దుబిడ్డ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రపంచం అంతా ఆత్రుతగా ఎదురుచూసిన చంద్రయాన్-3 సక్సెస్‌లో తొర్రూర్ మండలం కంటయపాలెం శివారు కస్నా తండా గ్రామానికి చెందిన బానోతు రమేష్ ఇస్రోలో శాస్త్రవేత్తగా పని చేస్తున్నాడు. చంద్రయాన్-3 ప్రయోగం సందర్భంగా ఇస్రోలో ప్రధాన శాస్త్రవేత్తలతో కలిసి రమేష్ కూడా పాల్గొన్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన బానోత్ రమేష్ ఇస్రోలో ఏడు సంవత్సరాలుగా కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్నాడు. చంద్రయాన్-2, చంద్రయాన్-3 ప్రయోగం సమయంలో ఇక్కడే ఉండడం తనకు ఎంతో గర్వంగా ఉందని రమేష్ తెలిపాడు.

వెలికట్ట కాంగ్రెస్ అధ్యక్షునిగా దేవేందర్ రాజు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెలికట్ట గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు ప్రతికంఠం దేవేందర్ రాజు ఎన్నియ్యారు.గురువారం మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్‌ల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ రాజ్ కుమార్, కోశాధికారిగా శామకూరి ఉప్పలయ్య, పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవేందర్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడంలో గ్రామ కమిటీల పాత్ర కీలకమని, వెలికట్టలో పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేవరకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, నియోజకవర్గంలో ఎర్రబెల్లి పాలనకు చరమగీతం పాడుతామన్నారు.నియామకానికి సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి కళావతి, సోమ సత్తయ్య చారి, పబ్బాల రాము, ధీకొండ రాధిక, సంపత్, ఎద్దు కొమురెల్లి, కనుకుంట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు లొంక అండమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో గురువారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత నందించారు. టీపీసీసీ ఎన్నారై సెల్ అధ్యక్షులు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి సహకారంతో మతురాలి కుటంబసభ్యులకు 50 కేజీల బియ్యం నెల సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ పేద కుటుంబాలకు సహాయం చేయ ముందుకు వచ్చిన తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు గడ్డం యాకసోమయ్య, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా భారీ బహిరంగ విజయవంతం చేయండి

నవతెలంగాణ-గూడూరు

ఈనెల 27న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే కేంద్ర హోం శాఖమంత్రి శ్రీ అమిత్ షా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గోవా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ వచ్చె ఎన్నికలో భారతీయ జనతా పార్టీ తెలంగాణతో పాటు మానుకోటలో అధికారంలో రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు,నియామకాల పేరిట సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తెరాస పార్టీ దోచుకుంటుందన్నారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి యువత భవితను కెసిఆర్ రాష్ట్రాన్ని ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రకాల నిధులు మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో జరిగే భహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి, తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీలు గరికపాటి మోహన్ రావు, గోవా రాష్ట్రం వాస్కో ఎమ్మెల్యే కృష్ణ, జిల్లా ఇంఛార్జి కట్ట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీతయ్య, పార్లమెంట్ కన్వీనర్ సింగరపు సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, పాపారావు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు వెంకన్న, వెంకటేశ్వర్లు, గూడూరు మండల అధ్యక్షుడు మోతీలాల్, అసెంబ్లీ కన్వీనర్ మురళి, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్‌లో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో పాటుగా భారాస రాష్ట్ర యువ నాయకులు లింగాల ఘనపూర్ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జి. కేశవరావు శుభాకాంక్షలు తెలిపారు.

కడియం తీరు మార్చుకోవాలి

ఫ్లెక్సీల్లో రాజయ్య ఫోటో లేకపోవడంపై అభ్యంతరం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కడియం శ్రీహరి ఎన్నికలకు ముందు పోటీ చేసే సందర్భంలో అధినేత కేసిఆర్ టిక్కెట్టు ప్రకటన అనంతరం తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఫ్లెక్సీలలో ఎమ్మెల్యే రాజయ్య ఫోటో లేకపోవడంపై జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎమ్మెల్యే వర్గీయులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో రాజయ్య అవసరం లేదని కడియం శ్రీహరి భావిస్తున్నారా అని ప్రశ్నించారు. టికెట్ ప్రకటించగానే ఎమ్మెల్యే అయిపోయినట్టుగా కడియం అనుకుంటున్నాడని అన్నారు. గత ఎన్నికల్లో రాజయ్యకు టికెట్ ఇచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా కడియం కలిసి విన్నవించిన సంగతి ఆయన మరిచినట్టు ఉన్నారని గుర్తు చేశారు. శ్రీహరి ప్రవర్తిస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి అవమానాలు, అవహేళనలు భరిస్తూ ఉండాలా.. ఆత్మ గౌరవంతో బతకాలంటే ఈ తతంగం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరినట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా పార్టీ కార్యక్రమాలలో సమాచారం ఇవ్వాలని లేని పక్షంలో అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు. ఎమ్మెల్యే పదవి కాలం ముగిసేంతవరకు అన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సజావుగా కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కందుల రేఖ, జయశ్రీ, జడ్పిటిసిలు చాడ సరిత, బేబీ శ్రీనివాస్, సర్పంచ్ సురేష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీటీసీలు పార్టీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకే

ఉచితంగా గాంధీ చిత్ర ప్రదర్శన : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించిందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూస్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల కోసం జిల్లా కేంద్రం లోని 02, ఘనపురంలోని 1 థియేటర్ లలో గాంధీ చిత్రాన్ని ఉచితంగా ఆగస్టు 14 నుండి 24 వరకు ప్రదర్శించగా 6850 మంది విద్యార్థులు గాంధీ చిత్రాన్ని తిలకించడం జరిగిందని తెలిపారు. థియేటర్ల నిర్వాహకులు, విద్యాశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చిత్ర ప్రదర్శన విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

జాతీయ భావం పెంపొందించేందుకే.. : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తెలిపారు.స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థుల కోసం జిల్లాలోని 02 థియేటర్ లలో గాంధీ చిత్రాన్ని ఉచితంగా ఆగస్టు 14, ఆగస్టు 16 నుండి 24 వరకు ప్రదర్శించగా 3917 మంది విద్యార్థులు గాంధీ చిత్రాన్ని తిలకించడం జరిగిందని తెలిపారు. థియేటర్ల నిర్వాహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖల అధికారులు సమన్వయంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చిత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగిందని, ఈ చిత్ర ప్రదర్శన విజయవంతం ఐయ్యిందని కలెక్టర్ వెల్లడించారు.

26న 104 ఎఫ్డిహెచ్ఎస్ వాహనాల వేలం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

ఈనెల 26న జిల్లాలోని 104 ఎఫ్డిహెచ్ఎస్ వాహనాల వేలం వేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు.కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం ఎల్ఆర్, అర్సి నెంబర్4805/జి2/పిఎన్పిపి/టిఎస్/2021, తేదీ 2022 జూన్ 2 ప్రకారం జిల్లాలోని 104 ఎఫ్డిహెచ్ఎస్ వాహనాల వేలం కొరకు అనుమతి ఇచ్చినట్టు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కమిటీ సభ్యులు కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా రోడ్డు రవాణా శాఖ ఆఫీసర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,అదనపు కలెక్టర్ కన్వీనర్గా కమిటీని ప్రకటించినట్టు తెలిపారు. ఇందుకు రోడ్డు రవాణా శాఖ నుండి వేల కొరకు అనుమతి తీసుకున్నామని అన్నారు. జిల్లా పాలనాధికారి ఆదేశాలతో ఈ నెల 26న ఉదయం 10:30 గంటలకు జిల్లాలోని నాలుగు 104 వాహనాలకు వేలం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి వాహనానికి ప్రారంభ ధర రూ.80 వేలు, జీఎస్టి నిర్ణయించినట్టు చెప్పారు. ఆసక్తిగలవారు రూ.20 వేలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనొచ్చని ఆయన తెలిపారు.



వరద బాధితులకు అండగా నిలిచాం

జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల సంభవించిన వరద బాధితులకు పూర్తిస్థాయిలో అండగా నిలిచాము అనీ ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన తాహసిల్దార్ అల్లం రాజకుమార్ ఆధ్వర్యంలో వరదల్లో మతి చెందిన ప్రాజెక్టు నగర్ కుటుంబానికి 15 లక్షల రూపాయలు చెక్కులను అందించారు. ముఖ్య అతిథిగా నాగజ్యోతి హాజరై బాధిత కుటుంబానికి చెక్కులు అందించి మాట్లాడారు. ములుగు పై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి గూడు లేని నిరు పేదలకు ఆవాసాలు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి నీడ కల్పించే విధంగా ముఖ్యమంత్రి ఇల్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. దీంతో పేద వారి ఇంటి కల నెరవేరబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుడి శ్రీనివాస్రెడ్డి, జడ్పీటీసీ హరిబాబు, మండలం అధ్యక్షులు సూరపనేని సాయిబాబా, కో ఆప్షన్ సభ్యులు ఎండీ బాబర్, ఆలూరి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, చక్రపాణి, సర్పంచ్ లు సంపత్, మోహన్ రాథోడ్ ఉపసర్పంచ్ అల్లంనేని హన్మంతరావు, జిల్లా సీనియర్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎస్టీయూ సభ్యత్వ నమోదు

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, సతీష్కుమార్

నవతెలంగాణ - ములుగు




ములుగు మండలంలో రెండవ రోజు గురువారం ఎస్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును జాకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, భూపాల్నగర్, కోయగూడెం, పాఠశాలో ముమ్మరంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా మధుసూదన్ ,శిరుప సతీష్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పేరుకు పోయి ఉన్న బదిలీలు, పదోన్నతులు, కొత్త పీఆర్సి కమిటీ వేసి ఐఆర్ ప్రకటిం చాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయుల పే స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు సాధ్యమైనంత తొందరగా ఎన్నికలలోపే పరిష్కరించి ఈ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లి ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అజ్మీర దశరత్, ప్రధాన కార్యదర్శి దాసరి రామ్మూర్తి,అగయ్య, అనిత, రవీందర్, సురేష్, దాసరి రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని

జెడ్పీ చైర్మన్కు బీసీ సంఘం వినతి

నవతెలంగాణ - ములుగు



బీసీ కులాల సమస్యలను పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతికి వినతి అందించారు. జిల్లా జడ్పీ చైర్పర్సన్ కార్యాలయంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మురళి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి ములుగు నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా బీఆర్ఎస్ నుండి నియామకమైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ములుగు జిల్లాలోని బీసీలకు సంబంధించిన వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై ఆమె సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

డుమ్మా టీచర్లపై నజర్ ఏదీ ?

నవతెలంగాణ -మహాముత్తారం

దీర్ఘకాలం నుంచి విధులకు రాని ఉపాధ్యాయులపై విద్యాశాఖ దృష్టి సరించాలని పిల్లల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. మండలంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు, మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కొంతమంది టీచర్లు విధులకు రాకుండా కొన్ని దినాలు, నెలలు, సంవత్సరాల తరబడి బడి మొహమే చూడరు. వీరిలో చాలామంది తొలుత సెలవు పెట్టి, ఆ గడువు ముగిసిన హాజర వ్వడం లేదు. ఇంకొందరైతే సెలవులు పెట్టకుండా గైర్హాజర్ అవుతున్నారు. మరి కొంతమంది. సెలవు పత్రం టేబుల్ పై రాసి పెడుతున్నారు. దానిలో డేటు మాత్రం ఉండదు.తోటి ఉపాధ్యాయులు అంటున్నారు. ఏమయ్యారంటే ప్రధానోపాధ్యాయుడికి తెలియదు, మండల విద్యాధికారికి తెలియదు, ఆపై అధికారులకు సమాచారమే ఉండదు. ఇలా కొంతమంది టీచర్లు సుదీర్ఘకాలం నుంచి పాఠశాలలకు రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



స్కూళ్లలో సదరు టీచర్లు పనిచేస్తున్నట్లు ఉంటుందని, విద్యార్థులకు మాత్రం చదువు అందట్లేదని ఆరోపి స్తున్నారు. ఇలాంటి టీచర్లను తొలగిస్తేనే మరోచోటికి బదిలీ చేస్తే తప్ప ఆ స్కూల్ కి మరో టీచర్ని ప్రభుత్వం నియమించలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ప్రభుత్వం మండలంలో ఉన్న పాఠశాలలో దీర్ఘకాలం నుంచి విధులకు రాని ఉపాధ్యాయులపై అధికారులు దృష్టి పెట్టి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రెగ్యులర్ టీచర్ని నియమించాలి

సీఆర్పీ టీచర్లు కాకుండా రెగ్యులర్ టీచర్లను నియమించాలని అధికారులను రెడ్డిపల్లి గ్రామస్తులు కోరారు. నిన్న నవ తెలంగాణ దినపత్రికలో బడి తలు పులు తెరిచె దేన్నడో అనే శీర్షికన వార్త ప్రచురితం అయింది. దీంతో అధికారులు స్పందించి బుధవారం, గురువారం(సిఆర్పి) క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కాంటాక్ట్ టీచర్ను రెడ్డిపల్లి బడికి పంపించారు. రెగ్యులర్ టీచర్లకు ప్రభుత్వ అధికారులు మెడికల్ లీవ్లు సంవత్సరాల కొద్దీ ఎలా ఇస్తారని, వారికి కొమ్ము కాస్తూ కాంట్రాక్టు ఉద్యోగులైన సిఆర్పిను అప్పుడప్పుడు పంపిస్తూ పాఠశాల విద్యను నీరు గారుస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ టీచర్లను మెడికల్ మీద పంపిస్తు, ఆ స్థానంలో మరో రెగ్యులర్ టీచర్ను నియమించక పోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని, ఎలాగైనా రెగ్యులర్ టీచర్ను నియమించాలని ఉన్నత అధికారులను గ్రామస్తులు వేడుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా కమిటీ నియామకం

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో సీతక్క ఆదేశాల మేరకు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ అధ్యక్షతన జిల్లా బీసీ సెల్ ముఖ్య కార్య కర్తల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరై ములుగు జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను ప్రకటించాలని రవి యాదవ్ను కోరారు. దీంతో బీసీ సెల్ జిల్లా కమిటీని గురువారం ప్రకటించారు. ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులుగా పొడాల ఓంప్రకాష్, వెంకటాపూర్- బూస సాంబయ్య , గోవిందరావుపేట్ - కాడబోయిన రవి, తాడువాయి-యాశాడపు మల్లయ్య, కన్నాయిగూడెం -గడ్డం నాగేశ్వర్ రావు, ఏటూర్నాగారం-కుదురుపాక శ్రీను, మంగపేట-ముత్తినేని ఆదినారాయణ, వెంకటాపురం-గార్లపాటి రవి, వాజేడు- తాడూరి కిషోర్, ములుగు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులుగా గుండెబోయిన రమేష్ -



ములుగు పట్టణ అధ్యక్షులు నియమించారు. జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గా గందే శ్రీను,ఉట్నూరి సదానందం, పులిగుజ్జు వెంకన్న,ఎనగంటి రామయ్య, కటుకం మల్లయ్య, దొడ్డ సాంబయ్య,పెద్ది నర్సింగరావు,కొప్పుల రమేష్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులుగా కక్కేర్ల సాంబయ్య, తోట ప్రవీణ్, జెగ్గని రఘువీర్, పచ్చిమట్ల రాంబాబు, మోడెం రమేష్,పులి రవి, గోస్కుల నరసింహులు,చామర్తి చిట్టిబాబు, నరసింహ రావు,ఆకినబోయిన నరసింహ రావును నియమించారు. జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధులుగా జయాకర్, మహేందర్, వెంకన్న, రవి, ముత్తయ్య, బాబు రావు తోపాటు 83 అందితో పూర్తి కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, జిల్లా అధికార ప్రతినిధులు కూనూరు కుమార్ గౌడ్, ఎండి. అహ్మద్ పాషా, జెట్టి సోమయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కూనూరు అశోక్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, ములుగు బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గుండెబోయిన రమేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ బీసీబంధు ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా

నవతెలంగాణ - ములుగు

అర్హులైన ప్రతిఒక్కరికీ బీసీ బందు ఇవ్వాలనీ, బీసీబంధు ఎంపికలో అవక తవకలు జరిగాయని, ఏ ప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక జరిగిందో జిల్లా కలెక్టర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎండీ చాంద్ పాషా మాట్లాడారు.



బీసీబందు ఎంపికలో అవకతవకలపై జిల్లా కలెక్టర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వివరణ ఇవ్వాలని కోరారు. వేలాది దరఖాస్తులు తీసుకొని, ఉరుకొక్కటి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికీ బీసీ బందు ఇవ్వకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు రెండో విడుత గొర్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి కొండం రవీందర్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు పాల్గొన్నారు.

అవినీతిలో బీఆర్ఎస్ దేశం లోనే నెంబర్ వన్ : ఎమ్మెల్యే సుశాంత్



నవతెలంగాణ-మహాదేవపూర్

అవినీతిలో బీఆర్ఎస్ దేశం లోనే నెంబర్ వన్ అని అస్సాం రాష్టం థౌరా నియోజకవర్గ ఎమ్మెల్యే సుశాంత్ విమర్శించారు. మహాదేవ్పూర్ మండలం కాళేశ్వరం లోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రవాసి ఎమ్మెల్యే సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాదేవ్ పూర్, పలిమెల మండలకు సంబంధించిన శక్తి కేంద్ర, బూత్ అధ్యక్షుల, సీనియర్ నాయకుల, మండల కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్ , మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలో కలిసి సుశాంత్ పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ వివరిం చారు. అనంతరం పలువురు బీజేపీ పార్టీలో చేరగా కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నష్టపోయిన మంథని ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఒక పెద్ద హాస్పి టల్, మెడికల్ కాలేజీ తేలేకపోయాడన్నారు. అవినీతితో వం దల కోట్లు సంపాదించి వ్యతిరేకత ఎదుర్కొం టున్న పుట్ట మధు లాంటి వాళ్లకు అవకాశం ఇవ్వకుండా విద్యావంతుడు సునీల్రెడ్డికి అవకాశం ఇవ్వాలన్నారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్లు వినతిపత్రం అందించారు. అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మండలాల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, కోయల్ కార్ నిరంజన్, మండలాల ఇన్చార్జులు ఉడుముల విజయ రెడ్డి, ఆకుల శ్రీధర్, ప్రోగ్రాం కన్వీనర్ సదాశివ్ పాల్గొన్నారు.

గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని బిజెపి గోవా ఎమ్మెల్యే ఉల్లస్ తుయెంకర్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలకేంద్రంలోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పుల తెలంగాణగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర నాయకులు సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచంద్రారెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి లచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతం..ర్యాలీ

నవతెలంగాణ-గణపురం



చంద్రయాన్-3 విజయవంతం కావడంతో గురువారం గణపురం మండల కేంద్రంలో ఫ్రోబెల్ మోడల్ పాఠశాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పబ్బ శివశంకర్ కరస్పాండెంట్ కృష్ణ డైరెక్టర్లు యాదగిరి జగన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రయాన్ 3 ప్రయోగం సక్సెస్ కావడం దేశ ప్రజలు సంతోషించిదగ్గ విషయం అన్నారు.

ఇస్రో ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

నవతెలంగాణ- కాటారం



చంద్రయాన్-3 విజయవంతం అయిన సందర్భంగా మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో విద్యార్థులు గురువారం ఇస్రో ఆకారంలో ప్రదర్శన ఇచ్చారు. అనంతరం విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు జయహో భారత్ జయహో చంద్ర యాన్... అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కిషిత లు అభినందించారు.

భారతదేశం చరిత్ర సృష్టించింది

నవతెలంగాణ-మహాదేవపూర్



చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై లాంచ్ అయి భారతదేశం చరిత్ర సృష్టించిందని మహాదేవపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎన్ నరసయ్య మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచ చరిత్రలోనే జాబిల్లి దక్షిణ ధ్రువం వైపు చంద్రయాన్-3 కాలు మోపి ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా భారతదేశం చరిత్ర సష్టించిందన్నారు. అభివద్ధి చెందిన ప్రపంచ దేశాల సరసన నాలుగో దేశంగా ఉండడం గర్వకారణం అన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కూడా ఇలాంటి శాస్త్రవేత్తలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ ప్రసాద్, సరిత, సమ్మయ్య, సదాశివ్, రమేష్, సంధ్య సదానందం, పిన్నయ్య, పోచయ్య నాగలక్ష్మి, శైలజ, పిఓ డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జీసీసీకి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ గిరిజన ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ గ్యాస్ సేవల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు హెచ్పీ గ్యాస్ ఉత్తమ అవార్డును అందజేసింది. ఇందులో భాగంగా వరంగల్ హెచ్పీ సిఎల్ సౌత్ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో జిపిసిఎస్ మహాదేవపూర్ బ్రాంచ్ తరపున డాటా ఎంట్రీ ఆపరేటర్ అమీర్ ఖాన్ అవార్డును అందుకున్నారు. హెచ్పీ సీఎల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ల ఆధ్వర్యంలో అవార్డు అందుకున్నందుకు గాను అమీర్ ఖాన్ ను జిపిసిఎస్ మహాదేవపూర్ బ్రాంచ్ మేనేజర్ భానోత్ హరిలాల్, సిబ్బంది అభినందించారు.

ఎమ్మెల్యే శ్రీధర్బాబు పరామర్శ

నవతెలంగాణ- మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఉపాధి హామీ కింద రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబు హాజరై మాట్లాడారు. అనంతరం అన్నారం ముద్దుల పెల్లి గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను, బైక్ ప్రమాదంలో గాయపడ్డ వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీరాణి భాయ్ రామారావు, జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజాబాబు, ఎంపీటీసీలుదుర్గయ్య, సర్పంచులు రమాదేవి, చంద్రశేఖర్, సునీత సురేందర్, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డిప్రతాప్ రెడ్డి, అశోక్, యూత్ కాంగ్రెస్, మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లి గూడెం గ్రామానికి చెందిన పున్నం రజిత గత కొద్ది రోజుల క్రితం చనిపోగా గురువారం స్థానిక ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్ పరామర్శించి రూ.4 వేలు, 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందించారు. గ్రామ పార్టీ నాయకులతో కలిసి రజిత కుమారుడు పున్నమి రవి గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులు కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పృథ్వీరాజ్, ఉట్ల గోవిందరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్, వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి రాజశేఖర్, అజీజ్ మైనార్టీ సంఘం అధ్యక్షులు, తొలి మలిదశ గోవిందరావుపేట ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు సురేష్,రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు గెలవాలని అన్నవరంలో పూజలు

నవతెలంగాణ-మహాముత్తారం

మంథని నియోజక వర్గంలో పుట్ట మధు భారీ మెజారిటీతో గెలవాలని ముడుపులు కట్టి పూజలు చేశారు. గురువారం అన్నవరం లో శ్రీ సత్యనారాయణ స్వామి, అరసవెల్లి శ్రీకాకుళం లోని సూర్య నారాయణ దేవాలయంలో మదన్న భారీ మెజార్టీతో మంథనిలో నియోజకవర్గం లో రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, ఎంపిటిసి శ్రీపతి సురేష్, రాధారపు స్వామి, మెండ వెంకటస్వామి, బోడా బాలాజీ, శ్రీరామ్ రమేష్,సంపత్ పాల్గొన్నారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-మల్హర్రావు

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీ పెండెం మధుసూదన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నిటిని ఎన్నికల ముందే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 317 జివో బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ఐఆర్ ప్రకటించి పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. పదోన్నతులు బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు లేకుండా ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ విద్య కుంటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎల్ రమేష్ నాయక్, ఎం అశోక్ మరియు జిల్లా బాధ్యులు శనిగరం సదయ్య బెజుగం సతీష్ కుమార్, నామని శంకర్ మరియు మండల బాధ్యులు టి. శ్రీనివాస్, జి. రాకేష్, జి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.